ENTERED
Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

సెప్టెంబరు 5, 2010

అంతర్జాలంలో తెలుగు తోవ...

హ్యాపీబర్త్‌డే

(2010 సెప్టెంబర్ 5 నుంచి 2010 సెప్టెంబర్ 11 వరకు)

ఐశ్వర్య
1సం॥, సెప్టెంబర్-2009
సుజాత-పాల్‌కుమార్
బ్రాడీపేట-గుంటూరు



వి. యామిని
సెప్టెంబర్-7
హరిత-వెంకటేశ్వర్లు
శ్రీకాళహస్తి-చిత్తూరు



సమీర
1సం॥, సెప్టెంబర్-2009
ఆషిత-ప్రమోద్
హైదరాబాద్

బి. అశోక్‌వర్ధన్
సెప్టెంబర్
శ్రీ-సుందరరావు
రాంపురం-విశాఖ

కె. టి.వి. ప్రవీణ్
సెప్టెంబర్-7
చంద్రకళ-ఖాసిం
పాతపాల్వంచ-ఖమ్మం



కె. నేహ
2సం॥, సెప్టెంబర్-7
వరలక్ష్మి-శ్రీనివాస్
చీపురుపల్లి-విజయనగరం

ఎన్. అనుదీప్‌రెడ్డి
1సం॥, సెప్టెంబర్-8
ఝాన్సీ-శ్రీనివాస్‌రెడ్డి
చెర్వుఅన్నారం-నల్లగొండ

కృష్ణసాయి నిహారిక
సెప్టెంబర్-7
రాజేశ్వరి-శ్రీనివాసమూర్తి
అగ్రహారం-గుంటూరు

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

అబద్ధమే నిబద్ధత

'నవ్విపోదురు గాక మాకేటి సిగ్గు...' అన్న అవకాశవాద రాజకీయులకు ఈకాలంలో కొదవ లేదు. అవసరం కొద్దీ అంటకాగటం, ఏ బొంకుకైనా వంత పాడడం ఈ ఘనాపాఠీలకు ఎలక్షన్లతో పెట్టిన విద్య. ఏ గడ్డి కరిచైనా గద్దెనేలడం ఒక్కటే వాళ్లకు ప్రధానం. విశాల ప్రయోజనాలకన్నా - ఇవ్వాళ ఏది లాభమైతే అది వాగేయడమే విధానం.

అవతలివాడు మనకు అవసరం కాబట్టి- వాడు ఎలా నడిచినా సమర్థించడం, చూసీచూడనట్టు వ్యవహరించడం ఎవరికైనా తగని పని. గతంలో- తనను తాను పెద్దన్నగా ఎదిగించుకోవాలనుకున్న అమెరికా- తనకు నచ్చని దేశాల్లో నిప్పులు రాజేయటానికి టెర్రరిజం విషసర్పానికి పాలు పోసి పెంచింది! ఆఖరికి అదేం చేసింది? సెప్టెంబరు 11 నాడు పాలు పోసిన చేతినే కసితీరా కాటేసింది! తనదాకా వస్తే కానీ... ఆ మంటా, తంటా తెలిసింది కాదు అమెరికాకి! ఇన్నేళ్లు గడిచినా- రాజేసిన ఆ చిచ్చు నుంచి బయటకు రాలేకపోతోంది పాపం..! ఎవరు తీసిన గోతిలో వాళ్లే పడడం అంటే ఇదే! అంతా స్వయంకృతం!

ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే వ్యవస్థకు మంత్రిగా విరాజిల్లుతున్న మమతా బెనర్జీ- ఇప్పుడు అలాంటి క్రీడనే నడుపుతోంది. 'ఏది ఏమైననూ...' వంగరాజ్యం మా చేజిక్కవలె'నని విచ్చలవిడి చేష్టలకు ఉపక్రమిస్తోంది. అరాచక శక్తుల అమానుష చర్యలను బహిరంగంగానే సమర్థిస్తోంది. 'కేంద్రానికి ఒక దారి... కేంద్రమంత్రిది ఒక దారి' అన్న తీరున నిర్వాకం సాగుతోంది. చత్తీస్‌గఢ్‌లో శిక్షణ పొందుతున్న మావోయిస్టుల ఫొటోలు తీసి బెంగాల్‌లో అవి సిపిఎం నిర్వహిస్తున్న క్యాంపులంటూ పోస్టర్లు చేయించి పార్లమెంట్ ముందు ఐదారుగురితో ఒక ప్రదర్శన చేయించింది. అబద్ధాలు వల్లించడంలో తాను సిగ్గూ శరం వదిలేసిన బాపతని చాటుకొంది. అలాంటి మంత్రిగారిని దారిలోకి తేవాల్సిన పెద్దలు- తెలిసీ తెలియనట్టు, చూసీచూడనట్టు నిశ్చేతన అంధపాత్రను అభినయిస్తున్నారు. కళ్లకు గంతలు కట్టుకొని దాగుడుమూతలాడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ దగాకోరు చేతలన్నీ కుర్చీని కాపాడుకోవటానికి ఉపయోగపడవచ్చునేమో కానీ, దేశ భవిష్యత్తును గ్యారంటీగా ప్రమాదంలోకి నెడతాయి.

'ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకు తిరుగువాడు... ద్రోహి అవుతాడు తప్ప ధన్యుడు కాబోడు. అధికారం కోసం అబద్ధమే తన నిబద్ధత అనుకొని అడ్డదారులు తొక్కే వాళ్లను జనం అథఃపాతాళానికి తొక్కుతారు తప్ప- అందలాలకు ఎక్కించరు. విజ్ఞులైన ప్రజలు దాగుడుమూతలను కనిపెట్టలేరనుకుంటే- అది అజ్ఞానం తప్ప మరొకటి కాదు!

★

ఈ సంచికలో....

టపా	...	2
తెలుసుకుందామా	...	3
కవిత్వమ్	...	6
సినిమా కబుర్లు	...	8
క్రైమ్‌కథ	...	10
తెల్సా	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18
కొత్త పుస్తకాలు	...	20
నవ్వుల్ పువ్వుల్	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

భావాలను మలచిన మావో రచనలు

రుచి ... 7

కుడుములు

వికాసం ... 17

చిన్నారులు... చిన్నిపనులు

'దిటవు గుండెలు' పరిచయానికి ధన్యవాదాలు

'మరో ప్రపంచ నిర్మాణానికి నేను సైతం ఒక ఇటుక కావాలి. జగన్నాథ రథ చక్రాలకు ఒక ఇరుసుగా మారాలి' అన్న ఆవేశం ఈ నవలలో వుంది. ఉద్యమకారుల ఆవేశం అగ్నికణంలా వుండాలి. ఆలోచన నిదానంగా విచక్షణతో కూడినదై ఉండాలి. ఈ నవలను పరిచయం చేసినందుకు ధన్యవాదాలు. అండమాన్, నికోబార్ దీవుల ఆదిమ వాసులు, వారిలో ముఖ్యులైన జారవాలు, ఓంగీల జీవితాల గురించి, విప్లవకారుల వ్యధలకు, బాధలకు, అణచివేతలకు సాక్షిగా నిలిచిన సెల్యులార్ జైలు... అన్నింటి గురించి తెలుసుకున్నాం.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

తెలియనివెన్నో చెప్పారు

'అండమాన్ నికోబార్ దీవులు, ఆదిమవాసులు' వ్యాసంలో మాకు తెలియని ఎన్నో విషయాలను తెలియజేశారు. కళ్లకు కట్టినట్లు విశదీకరించినందుకు ధన్యవాదాలు.

మోటూరు సూర్యనారాయణమూర్తి, విశాఖ.

శ్రీరాం స్ఫూర్తి అందించింది

అట్టమీది కథ ఆసక్తిదాయకంగా వుంది. పూసా ఆకారాన్ని పోలిన గమ్మత్తైన కుర్చీలు చూడముచ్చటగా వున్నాయి. అన్నా చెల్లెళ్ల అనురాగ పండగ రాఖీ సందర్భంగా సినిమా కబుర్లు హృద్యంగా వున్నాయి. 'ఒకే ఒక్కడు' అంటూ సాహిల్ అందించిన శ్రీరాం కబుర్లు స్ఫూర్తి దాయకంగా వున్నాయి. కష్టపడి సాధన చేస్తే ఎవ్వరికైనా కీర్తి ప్రతిష్టలు తెస్తాయనడానికి శ్రీరాం ప్రత్యక్ష ఉదాహరణ. 'తెలుసుకుందామా' లో గుర్రాల పుట్టు పూర్వోత్తరాలను డా॥విజయ్‌గారు చక్కగా వివరించారు. బాల నేస్తాలులో తమాషా జంతువుల ఫీచర్ బావుంది. పద సంపద పెంచుతూ సదా కాలక్షేపానికి వేదికగా 'మాటలకోట' వుంది. చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాల గురించి పట్టించుకోరు గానీ పాలు తాగే విగ్రహాలను మాత్రం హైలెట్ చేస్తారు. అధికారికంగా పాలు తాగే ఉత్సవ ప్రదర్శనలు ఇవ్వకుండా వుంటే అదే పదివేలు.

నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీకాకుళం.

ట్విట్టర్ ఏంటో తెలిసింది

ఆగస్టు 15 కానుకగా ఇండియన్ ఐడల్ -5 విజేతగా మన రామచంద్ర గెలవడం అనన్య సామాన్యం. అతను పడ్డ కష్టం ఫలితమిచ్చింది. అండమాన్ దీవుల ప్రజల జీవనాన్ని గురించిన వ్యాసం బావుంది. ట్విట్టర్ గురించి వినడమే కానీ దాని గురించి తెలియదు. ఈ వారం అట్టమీది కథ చదివాక దాని వివరాలు తెలుసుకున్నాం. చివరి పేజీలోని కుర్చీలను చూస్తుంటే బహు ముచ్చటగా వుంది. కానీ వాటిని ఎత్తి పెట్టడమే కష్టమనుకుంటా.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

చదవవలసిందే

ఆగస్టు 22వ సంచికలో అండమాన్ నికోబార్ దీవుల విషయాలు బాగున్నాయి. ఈ దీవులంటే ద్వీపాంతర శిక్ష అనుభవించే వారికే అన్న భావం వుండేది. ఇక్కడి తెగలలో నేటి ఆధునిక జీవన విధానంతో నిండివుంది. బాణాలతో చేపలు పట్టడం, పగడాల ప్రాశస్త్యం చదవవలసిందే.

ఆచార్య నూతి నారాయణరావు, గడ్డి అన్నారం.

తినే వస్తువుల తమాషా

ఆగస్టు 22 ఆదివారం స్నేహలో అట్టమీది కథలో ఇచ్చిన ట్విట్టర్ కథనం బావుంది. దీనిపేరు వినడమే కానీ ఎలా ఉపయోగిస్తారో, ఎందుకు ఉపయోగిస్తారో తెలియదు. ఈ వ్యాసం చదివాక అసలు ట్విట్టర్ రూపకర్త ఎవరు అనే విషయాలు తెలిశాయి. 'తెలుసుకుందామా' శీర్షికలో గుర్రాల గురించి, పూర్వం వాటిని ఎలా ఉపయోగించారో, కాలక్రమేణా వాటి ఉపయోగాలు ఎలా మారాయో విపులంగా వివరించారు. 'బాలనేస్తాలు'లో తినే వస్తువులతో తమాషా జంతువులను చేయడం బావుంది.

శ్రావణి, పిడుగురాళ్ల.

కదిలించిన 'పిచ్చి తల్లి'

ఆగస్టు 22 స్నేహ సంచికలో ఒకే ఒక్కడిగా నిలిచిన శ్రీరామ్ తన గానామృతంతో ఎందరో ప్రముఖుల హృదయాల్ని కదిలించాడు. 'స్ఫూర్తి' ద్వారా తెలుగు వెలుగు పంచిన నన్నయ మహాభారతం సందేశాన్ని

అందించిన స్నేహకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. అమ్మవారి విగ్రహం పాలు తాగడం ఏంటో? ఇలా ఇంకా ఎన్ని విచిత్రాలు చూడాలో... సినిమా కబుర్ల ద్వారా శ్రావణ మాసంలో ప్రేమానురాగాలకు గుర్తుగా జరుపుకునే రాఖీ పండుగ గురించి, సినిమాల్లోని అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య బంధాన్ని తెలిపే చిత్రాల గురించి చక్కగా వివరించారు. ఈ వారం 'పిచ్చి తల్లి' కథ కదిలించింది. 'బాల నేస్తాలు'లో తమాషా జంతువులు తయారు చేసే విధానం నచ్చింది. చివరి పేజీలో చిచ్చుబుడ్డి ఆకారంలో కుర్చీ మడిచే తీరు బాగుంది. అవసరమైనప్పుడు తీసి వాడుకోడానికి వీలుగా ఇంట్లో ఇమిడిపోతాయి. కానీ ఖర్చు మాటో...

అనుపోజు సంతోషినాగరాజు, విజయనగరం.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:

కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

తెలుసుకుందామా..



వింత హోటళ్లు

రెస్టారెంటు అనగానే మనకు ఒక డైనింగ్ టేబుల్, దాని చుట్టూ కుర్చీలు గుర్తుకొస్తాయి. అవి చూసి చూసి బోరు కొట్టిందేమో! కొన్ని దేశాల వారు వింత వింత రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ రకరకాల వాతావరణాల్లో, పాత్రలలో పదార్థాలను రకరకాల ఆకారాలలో వడ్డిస్తారు. ఇవి కస్టమర్లను ఆకర్షించి మంచి లాభదాయకంగా కూడా ఉంటున్నాయంట. మరి వ్యాపారస్తుడికి కావాల్సింది లాభమే కాబట్టి వెరైటీ రెస్టారెంట్లను ఏర్పాటుచేయడంలో రెచ్చిపోతున్నారు.

సింగపూర్‌లోని ఒక హోటల్‌లో కొత్తదనం కోసం వీల్ చైర్ల రెస్టారెంటు ఏర్పాటుచేశారు. ఇక్కడ డైనింగ్ టేబుల్, కుర్చీలకు బదులు వీల్ చైర్లు, ఆపరేషన్‌కు వాడే స్టీల్ టేబుళ్లు ఉపయోగిస్తున్నారు.

బెడ్ రెస్టారెంటు

న్యూయార్కులోని ఒక హోటల్లో 20,000 చదరపు అడుగుల గదిలో 29 పరుపులు ఉంటాయి. రంగురంగుల లైట్లు వెలుగుతుంటాయి. అవి నెమ్మదిగా ఒక రంగు నుంచి ఒక రంగుకు మారుతుంటాయి. ఇక్కడ వాతావరణం అచ్చం మన ఇంట్లో లాగే ఉంటుంది. మధ్యలో ఉన్న టేబుల్‌మీద డ్రింకులు, ఆహారపదార్థాలు పెడతారు. ఇక్కడ వంటలు కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. అయితే అక్కడి వాతావరణం కంటే ఎక్కువ కాదనుకోండి. సీఫుడ్, అల్లపు చికెన్, పుట్టగొడుగులు, సముద్రపు చేపల వేపుడు ఇక్కడి వంటల్లో ఉంటాయి.

జైలు రెస్టారెంటు

తైవాన్‌లోని ఒక హోటల్ అచ్చం జైలు వాతావరణాన్ని తలపిస్తుంది. ఆ హోటల్లోని గదులు ఇనుప కడ్డీలతో ఉంటాయి. అక్కడ పనిచేసేవారు జైలు వార్డెన్ దుస్తుల్లో ఉంటారు. కస్టమర్లకు నచ్చిన గదిలోకి తీసుకెళ్లి టేబుల్, అనువైన కుర్చీలు వేస్తారు. అక్కడ మంచి భోజనంతో పాటు చక్కటి సంగీతాన్ని కూడా ఆస్వాదించవచ్చు.



వింత జైలు రెస్టారెంటు

ఇక్కడ ప్లేట్లను పగులగొట్టాలనుకున్న వాళ్లు నిరభ్యరంతంగా పగులగొట్టొచ్చు. సప్లయర్లను కొట్టాలనుకున్నా కొట్టొచ్చు. అయితే మనం చేసిన నష్టానికి తగిన డబ్బును కట్టాలి మరి. ఇది తూర్పు చైనాలో ఉంది.

చీకటి రెస్టారెంటు

ఎవరికైనా రెస్టారెంటులో పూర్తిగా చీకటిలో తినాలనిపిస్తే జర్మనీలోని నోక్టి వాగస్ చీకటి రెస్టారెంటుకి వెళ్లాల్సిందే. అక్కడ విచిత్రమేంటంటే వెయిటర్లందరూ శిక్షణ తీసుకున్న గుడ్డి వారు. అంతే కాదు అక్కడ చీకటిలో కూడా కనిపించగల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

టాయిలెట్ రెస్టారెంటు

టాయిలెట్ వాతావరణంలో కూడా తినడానికి ఇష్టపడతారా! వింత పోకడలంటే ఇవేనేమో! థాయ్‌లాండ్‌లో టాయిలెట్ వాతావరణాన్ని తలపించే హోటళ్లు కూడా ఉన్నాయి. అక్కడ ప్రతి పన్నెండింటిలో ఒకటి ఇలానే ఉంటుంది. అక్కడ మొత్తం వంద సీట్లను టాయిలెట్ బౌల్స్‌తోనే ఏర్పాటు చేస్తారు. వీటికి జెండర్ కోడ్‌లను కూడా పెడతారు. ఇక్కడ కస్టమర్లకు ఆహార పదార్థాలను కూడా చిన్న టాయిలెట్ బౌల్స్‌లోనే పెడతారు.

కండోమ్ రెస్టారెంటు

థాయ్‌లాండ్‌లోని ఒక రెస్టారెంటులో అలంకరణ కోసం కండోమ్‌లను ఉపయోగించారు. సీలింగులకు, టేబుళ్లపైనా, లైట్లపైనా, ఫ్లవర్‌వాజ్‌లపైనా ఎక్కడ చూసినా అవే. ఈ రెస్టారెంటు పేరు క్యాబేజెస్ అండ్ కండోమ్స్. దీని ఓనర్ మెకాయి వీరవైద్య. జనాభా నియంత్రణ, ఎయిడ్స్ వంటి రోగాలను అరికట్టాలన్న ఉద్దేశంతోనే ఆయన ఈ రెస్టారెంటును ఏర్పాటు చేశారంట. ఏదేమైనా పుర్రెకో ఆలోచన అంటే ఇదేనేమో!

స్ఫూర్తి

- హ్యూగో చావెజ్

భావాలను మలచిన మావో రచనలు

అప్పట్లో పాత సైనిక పాఠశాల ఆధునిక సైనిక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది. అంతకు ముందు అకాడమీలోని విద్యార్థులు మిలటరీ అంశాల్లో పట్టభద్రులయ్యేవారు. కానీ నేను చేరేసరికి మిలటరీ అంశాలతో పాటు విశ్వవిద్యాలయం స్థాయికి చెందిన సైనిక శాస్త్రాల్లో పట్టభద్రులను తయారు చేయటం ప్రారంభమైంది. విశ్వ విద్యాలయం స్థాయిని అందుకోవటానికి పాఠ్యాంశాల్లో మార్పులు చేశారు. మేము రాజకీయ శాస్త్రం చదివాము. సైనిక సిద్ధాంతం పట్ల నాకు ఆసక్తి మొదలైంది. మావో రచనలపై బాగా ఇష్టం పెరిగింది. ఆ రచనలు చదివి కొన్ని నిర్దిష్ట అభిప్రాయాలు ఏర్పర్చుకున్నాను. అందులో ఒకటి యుద్ధంలో అనేక దశలు, అంతరాలు ఉన్నాయన్న విషయం. వీటన్నింటినీ సమగ్రంగా చూడాలని తెలుసుకున్నాను. అన్ని విషయాలను గణించాలని చైనీయులు చెప్తుంటారు.

నేను మిలటరీ అకాడమీలో 1970లో చేరాను. అప్పటికి నా వయసు కేవలం 17 సంవత్సరాలు. అంటే దాదాపు చిన్నపిల్లవాడినన్నమాట. అప్పట్లో నాకు రాజకీయ ఉద్దేశ్యాలు, ఆశలు ఏమీ లేవు. మొదట్లో నేను బేస్‌బాల్ క్రీడాకారుడిని కావాలని కోరుకున్నాను.

అప్పట్లో పాత సైనిక పాఠశాల ఆధునిక సైనిక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది. అంతకు ముందు అకాడమీలోని విద్యార్థులు మిలటరీ అంశాల్లో పట్టభద్రులయ్యేవారు. కానీ నేను చేరేసరికి మిలటరీ అంశాలతో పాటు విశ్వవిద్యాలయం స్థాయికి చెందిన సైనిక శాస్త్రాల్లో పట్టభద్రులను తయారు చేయటం ప్రారంభమైంది. విశ్వ విద్యాలయం స్థాయిని అందుకోవటానికి పాఠ్యాంశాల్లో మార్పులు చేశారు. మేము రాజకీయ శాస్త్రం చదివాము. సైనిక సిద్ధాంతం పట్ల నాకు ఆసక్తి మొదలైంది. మావో రచనలపై బాగా ఇష్టం పెరిగింది. ఆ రచనలు చదివి కొన్ని నిర్దిష్ట అభిప్రాయాలు ఏర్పర్చుకున్నాను. అందులో ఒకటి యుద్ధంలో అనేక దశలు, అంతరాలు ఉన్నాయన్న విషయం. వీటన్నింటినీ సమగ్రంగా చూడాలని తెలుసుకున్నాను. అన్ని విషయాలను గణించాలని చైనీయులు చెప్తుంటారు. ఆ రకంగా వారికి మౌలికమైన దృక్పథం ఉండేది. వాస్తవాలకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నించేవారు. మనం గణించాల్సిన వాటిలో (పరిగణనలోకి తీసుకోవాల్సిన వాటిలో) నైతికత ఒకటని మావో అంటుండేవారు. యుద్ధ ఫలితాన్ని నిర్ణయించేది రైఫిలో, యుద్ధవిమానమో, యుద్ధ ట్యాంకో కాదని వాటిని నియంత్రించి, ఉపయోగించే మానవుడు, అతని చైతన్యం మాత్రమే అని మావో అంటాడు. ఇక రెండో విషయం. మరింత విస్తృతమైనదిగా నేను భావించే అంశం. "చేపకు నీళ్ల అవసరం ఏమిటో సైన్యానికి ప్రజల అవసరం కూడా అంతే."

ఆ కాలంలోనే నేను బాగా అధ్యయనం చేశాను. ప్రజలు, సైన్యం మధ్య సంబంధాల గురించి అందుబాటులో ఉన్న అన్ని పుస్తకాలు చదివాను. నేను చదివిన వాటిలో ఒకటి క్లాస్ హెల్లెర్ రాసిన "సామాజిక మార్పుకు వాహకంగా సైన్యం" అన్న పుస్తకాన్ని బాగా గుర్తు పెట్టుకున్నాను. సైనిక వ్యూహం, యుద్ధాల చరిత్ర, క్లాజ్‌విట్జ్, బొలీవర్, పేజ్ సైనిక రచనలు, నెపోలియన్, అనిబాల్ వంటి వారి రచనలు విపరీతంగా చదివాను. నేను అధ్యయనం చేసిన రచనల్లో మార్క్స్ రచనలు కూడా ఉన్నాయి. మార్క్స్ తన రచనల్లో విపులీకరించినట్లుగా మా దేశాల్లో కార్మిక వర్గం ఉనికిని గుర్తించటం కష్టసాధ్యమని నేను అనుకుంటాను. మనం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు మార్క్సిజం పరిధిని మించి వ్యవహరించాలని కూడా భావిస్తుంటాను. నేను కమ్యూనిస్టు కాదు. కమ్యూనిస్టు వ్యతిరేకి కూడా కాదు. నాకున్న మంచి మిత్రులు కమ్యూనిస్టులే. మార్క్సిజాన్ని, కమ్యూనిజాన్ని శతృవుగా చూడటాన్ని కూడా నేను వ్యతిరేకిస్తాను.

రాజ్యాంగ చట్టాన్ని కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. ఎందుకంటే ...సైనిక శాస్త్రంలో పట్టా పుచ్చుకోవటానికి అధ్యయనం చేయాల్సిన అంశాల్లో అదొకటి. మేము ప్రజాస్వామ్యాన్ని ఒక వ్యవస్థగా అధ్యయనం చేశాము.. వారు సదరు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఒక వర్గంగా ముమ్ములను తయారు చేస్తున్నారు. డెమోక్రటిక్ యాక్షన్ పార్టీ సభ్యుడు రాసిన "వెనిజులా : ఖాయిలా పడిన ప్రజాస్వామ్యం" అన్న పుస్తకంలో ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యం ప్రజల ప్రభుత్వం అని నిర్వచిస్తున్నారు. దీన్ని బట్టి ప్రజలు అంటే ఎవరు మానవ హక్కులు అంటే ఏమిటి, ప్రజల హక్కులుఏమిటి? ప్రజలకు అత్యంత సంతోషాలను పంచిపెట్టేదే ప్రజాస్వామ్యం అని బొలీవర్. నిర్వచించాడు. బొలీవర్ ఆలోచనా విధానాన్నికూడా అధ్యయనం చేశాను. మరోవంక మా ముందరి తరాల్లాగా మా తరం అమెరికా పాఠశాలల్లో చదువుకోలేదు. వెనిజులా కొండల్లో మా పాఠశాల ఉండేది.

నన్ను ప్రభావితం చేసిన మరో అంశం సైనిక నాయకత్వ లక్షణాల అభివృద్ధి గురించిన అధ్యయనం. ప్రజలతో కూడిన సమూహాలకు ఎలా నాయకత్వం వహించాలి, ఎలా మార్గదర్శకత్వం వహించాలి అన్న విషయాల గురించిన అధ్యయనం. ఒకరి వ్యక్తిగత కీర్తి, నైతికతలను అభివృద్ధి చేసుకోవటం గురించి నేర్చుకోవచ్చు. చాలా కాలం

నేను బోధకునిగా పని చేసినందున నాయకత్వ సమీకరణాల అభివృద్ధి గురించిన అంశాలు ఇంకా నాకు గుర్తున్నాయి.

సైన్యంలోను, సైన్యం బయట రెండు పార్శ్వాల గురించి నేను ఆలోచించేవాడిని. మనమంతా మానవులమే. తేడా ఒక్కటే. ఒకరి వద్ద యూనిఫారం, తుపాకి ఉంటే మిగిలిన తరగతి ప్రజల వద్ద అవి ఉండవు. పుట్టుక రీత్యా ఇప్పటి సైనికులు రైతులే. ఇరుగు పొరుగుకు చెందిన పిల్లలే. సైనిక సమూహంలో వీరు తమ కీర్తి ప్రతిష్ఠలు ఎలా పెంచుకుంటారు. కొన్ని సందర్భాల్లో తినటానికి తగినంత లేనప్పుడు కూడా వారు నిబ్బరం కోల్పోకుండా ఎలా ఉంటారు. సరిపోయినన్ని బట్టలు కూడా లేకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు తమ నైతికతను ఎలా నిలబెట్టుకుంటారు? వ్యక్తిగత గౌరవాన్ని, నైతిక విలువలను, ఐక్యతను ఎలా కాపాడుకుంటారు? జాతీయత, దేశభక్తిని ఎలా ప్రోత్సహిస్తారు, వారు సైనికులు అని ఎలా అర్థం చేసుకుంటారు? ఒకరి తర్వాత ఒకరిగా విడివిడిగా వారితో ఎలా మాట్లాడాలి? వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి? ఎవరినైనా "శెలవుల నుండి ఆలస్యంగా ఎందుకు వచ్చావని" అడిగితే "మా అమ్మమ్మకు బాగోలేదు." "నా ప్రియురాలు నన్ను వదిలేసింది", "కాస్త ఎక్కువ తాగాను, నిద్రొచ్చింది" అని చెప్తారు. "సరే. మరోసారి ఇలా జరక్కుండా చూసుకోండి. అలా చేయటం తప్పు" అని చెప్పటం... సైన్యంలో ఎక్కువ మంది తమ వ్యక్తిగత అవసరాల గురించి ఇలా బాధ పడరు. కానీ ఈ విధంగా బాధపడే వారిని మీరు గణనీయంగానే చూడవచ్చు.

సామాజిక మార్పుకు వాహకంగా సైన్యం అన్న విషయానికి తిరిగి వస్తే ఆ కాలంలో లాటిన్ అమెరికాలో ఉన్న సైనిక ప్రభుత్వాలు నా ఆలోచనను ప్రభావితం చేసి వుండొచ్చు. పనామా, పెరూ పరిణామాల గురించి చెప్పుకోవచ్చు. అప్పట్లో పనామా అధ్యక్షునిగా ఉన్న ఒమర్ టొర్రిజోస్ కొడుకు మా అకాడమీకి వచ్చారు. పనామాలో అకాడమీ లేనందున ఆయన మా అకాడమీకి వచ్చారు. అతను బేస్‌బాల్ ఆడేవాడు. అందువల్ల స్నేహితులమయ్యాము. అప్పుడప్పుడూ తన తండ్రి రాసిన కొన్ని పుస్తకాలు తెమ్మని అడిగేవాడిని. టొర్రిజోస్ రైతులతో ఉన్న ఫోటోలు చూశాను. రక్షణ దళాల గురించి నాకు చెప్పేవాడు. రైతుల నడుమ తన తండ్రితో వెళ్లినప్పుడు బాల్యంలో కలిగిన అనుభవాలు వివరించేవాడు. టొర్రిజోస్ కోస్టారికాలో ఉన్నప్పుడు జరిగిన తిరుగుబాటు గురించి చిరిక్వి కొండలు చుట్టుకుని ఆయన ఎలా తిరిగి దేశంలోకి వచ్చాడన్న విషయాల గురించి తెలియచేసేవాడు. దీంతో నేను టొర్రిజోస్ అభిమానినయ్యాను. పనామాలో పలువురు స్నేహితులు దొరికారు. అది 1971-73 నాటి సంగతి.

అలెండీని కూలదోసినప్పుడు నేను అకాడమీలో మూడో సంవత్సరం చదువుతున్నాను. అప్పటికే నేను వామపక్ష ఉద్యమాల పట్ల సానుభూతి పెంచుకున్నాను. ఈ కుట్ర నన్ను ఇంకా ప్రభావితం చేసింది.

నేను కేడెట్‌గా ఉన్నప్పుడే 1974లో పెరు దేశాన్ని సందర్శించాను. అప్పటికి నాకు 21సంవత్సరాలు. అకాడమీలో చివరి సంవత్సరం అధ్యయనం జరుగుతోంది. అప్పటికే నాలో స్పష్టమైన రాజకీయ ఆకాంక్షలు నిర్దిష్ట రూపం తీసుకున్నాయి. సైనికునిగా పెరు విప్లవాన్ని సాక్షాత్కరింపచేసుకోవటం నాకు నిజంగా ఒక ఉద్వేగభరితమైన అనుభవం. జువాన్ వెలాస్కో అల్వారడోను నేను ప్రత్యక్షంగా ఎరుగుదును. ఒకరోజు అధికార ప్రాసాదంలో నన్ను, వెనిజులా సైన్యంలోని మిగిలిన ప్రతినిధులను ఆయన స్వాగతించారు. ఒక చిన్న పుస్తకాన్ని మాకు బహుమతిగా ఇచ్చారు. అది మా రాజ్యాంగ ప్రతి అంతుంటుంది. 1992లో తిరుగుబాటులో పాల్గొనే వరకు దాన్ని నేను భద్రపర్చాను. తిరుగుబాటు సందర్భంగా ప్రభుత్వం నావద్దనుండి సకలమూ, ఈ పుస్తకంతో సహా స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వాటిలో విప్లవ కార్యక్రమం, నా పుస్తకాలు అన్నీ ఉన్నాయి.

అప్పట్లో నన్ను నేను ప్రశ్నించుకునేవాడిని : సైన్యం అంటే ఏమిటి? వాళ్లను (ప్రజలకు దూరంగా) పటాలాలకే ఎందుకు పరిమితం చేస్తారు? ఎటువంటి ప్రభుత్వాలను ఈ సైన్యం వెనకేసుకురావాలి? పినోచెట్ వంటి నియంతలను సమర్థించాలా లేక టొర్రిజోస్, వెలాస్కోల లాగా పాలించాలా? ఆధిపత్యాన్ని సైతం సవాలు చేసే విధంగా ప్రజలతో కలిసి పని చేయాలా? (ఈ ఆలోచనల నడుమ) సైన్యాన్ని ప్రజలను ఊచకోత కోసే సాధనంగా చూడటం మానేసి ఒక సామాజిక సేవా దళంగా చూడటం ప్రారంభించాను. 1975లో రాజకీయ ఆలోచనలతో అకాడమీ నుండి బయటపడ్డాను.

నాకు గుర్తున్నంత వరకు 1975లో ముత్తాతలకు చెందిన మార్క్వెసినాలోని బరినాస్‌కు పంపారు. అక్కడ నన్ను మానువల్ కెడెనో బెటాలియన్ సమాచార శాఖ అధికారిగా నియమించారు. 1960 దశకంలో గెరిల్లా వ్యతిరేక చర్యలకు పాల్పడిన బెటాలియన్లలో ఇదొకటి. అక్కడ పని చేస్తున్నప్పుడు చదువుకోవటానికి బోలెడు సమయం దొరికేది. 1975 తర్వాత ఆ ప్రాంతంలో గెరిల్లాలు లేరు. 21 సంవత్సరాల వయసులో ఉన్న నాకు అక్కడ గెరిల్లాలకు చెందిన పాడుబడిన కారులో మార్క్సిస్టు సాహిత్యం దొరికింది. అందులో ఆసక్తిగా కనిపించిన పుస్తకం ఫెడెరికో బ్రిటో ఫిగుయెరోవా రాసిన ఎజెక్విల్ జమోరా నాటి సంగతులు అన్న పుస్తకం. ఈ కాలం నాటి సంగతులు అధ్యయనం చేయటం ద్వారా గెరిల్లాలు ఆకలి దప్పికలతో పని చేశారని, దుర్గమ పరిస్థితుల్లో ఉన్నారని, సైన్యాధిపతులు ప్రభుత్వంతో ఉండగా సైన్యం ప్రజలతో ఉన్నారన్న అభిప్రాయం కలిగింది. అప్పుడు ప్రజలు గెరిల్లాలుగా మారటానికి దారితీసిన పరిస్థితులను పరిశోధించటం కోసం విప్లవానికి మూలకారణం తెలుసుకునే క్రమంలో మావో, చెగువేరా రచనలు చదవటం ప్రారంభించాను.

గెరిల్లా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే యూనిట్‌లో నేను ఉన్నాను. ఒకరోజు నిఘా విభాగం కొందరు రైతులను తీసుకొచ్చి వారిని ఆ రాత్రే హింసించటం ప్రారంభించింది. దాన్ని నేను అంగీకరించలేకపోయాను. దీనిపై మాకు వాగ్వివాదం జరిగింది. అదే సమయంలో బందారా రోజా గెరిల్లా దళం సైనికులను ఊచకోత కోయటం కూడా చూశాను. అప్పుడు నాలో నేను " రైతులు గెరిల్లాలైనంత మాత్రాన వారిని హింసించాలన్న విధానానికి నేను వ్యతిరేకం, అదేవిధంగా అమాయకులైన సైనికులు తమ విధి నిర్వహణలో ఉండగా వారిని ఊచకోత కోయటాన్ని కూడా నేను సమర్థించలేను." అనుకున్నాను. అంతేకాదు. వారు అప్పటికే (సైన్యం చేతిలో) ఓడిపోయిన గెరిల్లాలు. వారికి ప్రజా మద్దతు కూడా లేదు.

నాకు 15 సంవత్సరాల వయస్సున్నప్పుడు నా స్వంత ఊరు బరినాస్‌లో రూయిజ్ గువేరా వంటి పాత కమ్యూనిస్టు చరిత్రకారులు నాకు మంచి స్నేహితులయ్యారు. ఆయన సంతానం కూడా నాకు తెలుసు.

రూయిజ్ సోదరులు నన్ను ఆల్‌ఫ్రెడో మనేరియా, పాబ్లో మెదినాలకు పరిచయం చేశారు. 12 మారాకెలో నేను నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లోనే మనేరియాతో చర్చలు జరిపాను. అది 1978లో. అప్పటికి నా వయసు 25 ఏళ్ళు. నా జీవితంలో అతన్ని అప్పుడు మాత్రమే ఒక్కసారి చూశాను. అయితే ఆయన చెప్పిన విషయాలు మాత్రం నాకు ఇంకా గుర్తున్నాయి. "చావెజ్, బల్లకు నాలుగు కాళ్ల న్నాయని మనం గుర్తించాలి" అన్నారు. ఆయన గుయానాలోని కార్మికవర్గం గురించి, నిరుద్యోగుల గురించి, మేధావులు, మధ్యతరగతి వర్గంతో పాటు నాల్గోపాదంగా ఉన్న సైన్యం గురించి మాట్లాడుతున్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు. " నేను నిన్ను ఒకటే విషయం అడగదల్చుకున్నాను. అది ఇప్పటి గురించి కాదు. మధ్యంతర దశ గురించి. దాదాపు పదేళ్ల తర్వాతి పరిస్థితుల గురించి. మనం ఏం చేస్తున్నా మీరు దానికి అంగీకరించాలి." అన్నారు. ఆ విధంగా అప్పటి నుండి నేటి వరకు ఈ సిద్ధాంతాన్ని నేను గుర్తుంచుకున్నాను. రాజకీయాల్లో మనం రెండు విషయాలు సామర్థ్యం, విప్లవాత్మక సామర్థ్యం అన్న విషయాలు గమనంలో ఉంచుకోవాలి.

('వేగుచుక్క వెనిజులా' నుంచి)

కవిత్వమ్

నేను నాలాగే వున్నాను

నేను... నేను బోయీని
రాయల స్వర్ణయుగంలో
రతనాల దారులగుండా
రాజుల్ని మహారాజుల్ని
సామంతుల్ని అధిపతుల్ని
అల్లసాని పెద్దన్నను
అష్టదిగ్గజాలను
ఊరేగించిన పల్లకీ బోయీని
నేను
నేను నాలాగే వున్నాను
కాకపోతే మోసే పల్లకీ మారింది
ప్రభువులు మారారు!
నేను... నేను కూలీని
అనుబంధం
ఆప్యాయతకు మారుగా
ప్రేమ కానుకగా
ప్రపంచ వింతల్లో వింతగా
తాజమహలు నిర్మాణానికి

రాళ్లెత్తిన కూలీని
నేను నేను లాగే వున్నాను
కాకపోతే ఎత్తే రాళ్లు మారాయి
కట్టించే మారాజులు మారారు!
నేను... నేను శ్రామికుడ్ని
అశోకుడి సామ్రాజ్యంలో
బాటలు వేసి
బావులు తవ్వి
రోడ్లకు ఇరువైపుల చెట్లు నాటి
చలివేంద్రాలు పెట్టి
చల్లని నీరందించిన వాడ్ని
నేను నేను లాగే వున్నాను
కాకపోతే రోడ్లు మారాయి
నాటించే నాయకులు మారారు!
నేను... నేను ఓటర్ని
రాజ్యాంగం ప్రసాదించిన హక్కుతో
ఒకర్ని దేశాధినేతను
ఒకర్ని రాష్ట్రాధినేతను చేసి
నేను నేనులాగే వున్నాను
కాకపోతే ఓటింగ్ విధానం మారింది
ఏలే అధిపతులు మారారు!

- అడిగోపుల వెంకటరత్నం

గురుదేవులు



క్రమశిక్షణ కొలిమిలో... సవర్ణాలన్నీ సువర్ణాలై
సాక్షర సరస్వతిగా రూపుదిద్ది
అజ్ఞానాంధకారాన్ని విజ్ఞానపు వెలుగుతో తరిమి
వినమ్రతను ... విచక్షణను వికసింపచేసి
ఓనమాలు నేర్పిన చేయే వేకువ రేచుక్కై
గతి తప్పిన గమ్యాన్ని దిశానిర్దేశం చేసి
అనురాగంలో అమ్మను తలపించి
అస్థిత్వపు ఆనవాలుకు ఆలవాలమై నిలచిన గురువులు!
గురుదక్షిణాశింపక... గురుతర బాధ్యతను
గుర్తుచేసిన పథ నిర్దేశకులు
మూఢత్వపు ఛాయలను పారద్రోలే
సామాజిక చైతన్యపు వారసులు
విద్యాసౌగంధాన్ని జగతికందించే ప్రభాత వీచికలు
విద్యార్థిలోకపు జేజేలకు నిత్యవారసులు

- ఇల్ల ప్రసన్న లక్ష్మి

మేధావి

- పెందోట వెంకటేశ్వర్లు

అంగడిలో వస్తువులెన్ని ఆకర్షిస్తున్నా
అవసరమున్నవి నచ్చినవి
ఆదరించి ఖరీదు చేస్తాము
విద్యయందు ఎన్నెన్నో విషయాలు
ఇష్టాలను పెంచుకొన్న విషయంపై
సాగరమధనం చేసి శోధించి
పరిశోధనలు వెల్లువలా చేస్తే
సమాజ హితకారిపై మేధావిగా నిలుస్తావు

మార్కుల మార్గంలో ర్యాంకుల గమ్యాలు చేరినా
పట్టాల ప్రశంశలు గోల్డు మెడల్సు
వస్తాయేమో కానీ,
జ్ఞానం, విజ్ఞానం గుండుసున్న
తార్కికత మెరుగనిదేదైనా
బూడిదలో పోసిన పన్నీరే!
పరుగులనాపి, స్థిర చిత్తముతో
అవగాహన పెంచి, సాధన చేస్తూ
ఆలోచనలను పెంచి పోషిస్తూ
ఏది ఎప్పుడు అడిగినా, చెప్పే సామర్థ్యం
శక్తి యుక్తులు అబ్బితేనే నిజమైన మేధావి సుమా!

పిడికిట్లో రంగు



మన్నెరుపు, మిన్నెరుపు
మింటిన సూరీడెరుపు
పంటెరుపు, ఎరువెరుపు
నా చెమట రంగెరుపు
స్ఫూర్తెరుపు ఆర్తెరుపు
నా ఆకలి రంగెరుపు
అడుగెరుపు దారెరుపు
దారంతా పూసిన పూలెరుపు
పలుకెరుపు, పాటెరుపు
పాట గొంతులో ప్రవహించే చైతన్యమెరుపు
గాలెరుపు, ధూళెరుపు
గుండెల్నిండా ఆ గాలి పీల్చిన శ్వాసెరుపు
ఈ అక్షరాల ఘోషెరుపు
అవి వెలిగించే కాగడాల కాంతెరుపు

- మల్లారెడ్డి మురళీమోహన్

పాల ఉండ్రాళ్లు



కావలసిన పదార్థాలు

బియ్యంపిండి - కప్పు
నీళ్లు - రెండున్నర కప్పులు
పంచదార - కప్పు (తీపి ఎక్కువద్దనుకుంటే తగ్గించుకోవచ్చు)
కొబ్బరి తురుము - కప్పు , పాలు - కప్పు
జీడిపప్పు, కిస్‌మిస్ - 1/2 కప్పు (చిన్న ముక్కలుగా చేసి, నేతిలో వేయించుకోవాలి)
యాలకుల పొడి - 1/4 టీస్పూన్
నెయ్యి - తగినంత

తయారుచేసే విధానం

ముందుగా స్టవ్ వెలిగించి మందపాటి గిన్నె పెట్టాలి. అందులో రెండు కప్పుల నీళ్ల పోసి మరగనివ్వాలి. ఆ వేడినీటిలోనే బియ్యం పిండి వేసి కలిపి వెంటనే మూతపెట్టేయాలి (దీన్ని ఉక్కిరిపట్టడం అంటారు). అలా 4-5 నిమిషాలు ఉంచాలి. తర్వాత అది చల్లారాక చిన్న చిన్న ఉండలుగా చేసి పక్కన పెట్టుకోవాలి. ఇంకో పాత్ర తీసుకొని అందులో పంచదార వేసి కొద్దిగా నీళ్ల పోసి కరిగేవరకూ తిప్పాలి. తర్వాత కొబ్బరి తురుము వేసి కొద్ది నిమిషాలు ఉంచాలి. ఇప్పుడు ముందుగా చేసి పెట్టుకున్న ఉండలను వేసి కొద్దిసేపయ్యాక పాలు పోయాలి. ఇలా 30 నిమిషాలు ఉడకనివ్వాలి. తర్వాత జీడిపప్పు, కిస్‌మిస్, యాలకుల పొడి వేసి కొద్దిగా దగ్గరపడ్డాక స్టవ్ ఆపేయాలి. అంతే పాల ఉండ్రాళ్లు రెడీ. వీటిని ఒక బౌల్‌లోకి తీసుకొని పైన నెయ్యి వేసి వడ్డించాలి. ఇవి పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు.

కుడుములు



కావలసిన పదార్థాలు

బియ్యపుపిండి - 2 కప్పులు (కొద్దిగా రవ్వలాగా ఉండాలి)
నీళ్లు - 4 కప్పులు
శనగపప్పు - 1/4 కప్పు (15 నిమిషాలు నానబెట్టాలి)
నెయ్యి - 1 స్పూన్
ఉప్పు - తగినంత

తయారుచేసే విధానం

ముందుగా స్టవ్ వెలిగించి మందపాటి గిన్నె పెట్టాలి. అందులో స్పూన్ నెయ్యి వేసి వేడయ్యాక వడేసి పెట్టుకున్న శనగపప్పును వేసి కొద్దిగా వేగనివ్వాలి. ఆ తర్వాత వెంటనే నీళ్లు పోసి కళపెళా మరగనివ్వాలి. అందులో ఉప్పు వేసి, ఆ తర్వాత బియ్యపుపిండిని వేసి కలిపి, వెంటనే మూతపెట్టి 4-5 నిమిషాలు ఉక్కిరిపట్టాలి. అప్పుడు నీరంతా పిండి పీల్చేసుకుంటుంది. స్టవ్ ఆపేసి, చల్లారాక మనక్కావాల్సిన సైజులో ఉండలు చేసుకోవాలి. వీటిని ఇడ్లీ ప్లేట్లలో పెట్టి 20 నిమిషాలు ఆవిరిపై ఉడకనివ్వాలి. అంతే కుడుములు రెడీ.

(బియ్యపు పిండి కోసం రాత్రిపూటే బియ్యం నానబెట్టుకొని తెల్లారాక వడేసి, మిక్సీలో వేసుకోవాలి. పాల ఉండ్రాళ్లకైతే కొంచెం మెత్తగా ఉండాలి. కుడుములకైతే కొద్దిగా రవ్వలాగా ఉంటే బాగుంటుంది)

- జి.కల్పనాకుమారి, హైదరాబాద్.

షీర్ ఖుర్మా

కావలసిన పదార్థాలు

పాలు -1 లీటర్, పంచదార - పావుకిలో, సేమ్యా - 100 గ్రాములు
నెయ్యి - 100 గ్రాములు, జీడిపప్పు - 25 గ్రాములు
బాదం పప్పులు - 25 గ్రాములు
పిస్తా - 25 గ్రాములు, కిస్‌మిస్ - 25 గ్రాములు
సారపప్పు - 25 గ్రాములు
మిల్క్‌మెయిడ్ లేదా కోవా - 2 టీస్పూన్లు
ఎండు ఖర్జూరం - 25 గ్రాములు
యాలకులు - 8, కర్బూజ గింజలు - 25 గ్రాములు

తయారు చేసే విధానం

సేమ్యాను నేతిలో దోరగా వేయించుకోవాలి. జీడిపప్పు, బాదం, పిస్తా, సారపప్పు, కర్బూజ గింజలు నేతిలో వేయించుకోవాలి. పాలు కాగపెట్టుకొని అందులో పంచదార వేసి మరికొద్ది సేపు పాలు కాగనివ్వాలి. అందులో వేయించిన సేమ్యా వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. పొయ్యిమీద నుండి దింపి వేయించి పెట్టుకున్న జీడిపప్పు, బాదం పప్పు... అన్నీ అందులో వేస్తే సరి. రుచికరమైన సేమ్యా ఖీర్ రెడీ



చికెన్ బిర్యానీ

కావలసిన వస్తువులు

బియ్యం - 1కిలో, చికెన్ - 1కిలో, పెరుగు - అరలీటర్, డాల్డా - 150 గ్రా॥
నిమ్మకాయలు - 2, పచ్చిమిర్చి - 10, కారం - 1స్పూను, ఉప్పు -తగినంత
కొత్తిమీర - 1కట్ట, పుదీనా - 1కట్ట, అల్లం వెల్లుల్లి పేస్ట్ - 3 టేబుల్ స్పూన్లు
ఉల్లిగడ్డలు - పావుకిలో (4పెద్దవి), లవంగాలు - 6
యాలకులు - 4, దాల్చిన చెక్క - కొంచెం, షాజీర - టీ స్పూను

తయారు చేసే విధానం

డాల్డాలో ఉల్లిపాయ ముక్కలు దోరగా వేయించి విడిగా పెట్టుకోవాలి. చికెన్ కడిగి పెద్ద గిన్నెలో వేసి దానికి పుదీనా, కొత్తిమీర, అల్లం వెల్లుల్లి పేస్ట్, వేయించిన ఉల్లిగడ్డ ముక్కలు సగం, ఉప్పు, కారం, పచ్చిమిర్చి ముక్కలు, 1 నిమ్మకాయ రసం, పెరుగు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, షాజీర, డాల్డా కొంచెం కలిపి ఒక గంట అలాగే వుంచాలి. తర్వాత బియ్యం సగం ఉడికాక (అంటే అన్నం పలుకుగా వుండాలి) నీళ్ల మొత్తం వొంపేయాలి. ఆ బియ్యాన్ని, దినుసులన్నీ కలిపి వుంచిన చికెన్ పైన వేయాలి. మిగిలిన డాల్డా, కొంచెం కొత్తిమీర, పుదీనా ఆకులు, వేపిన ఉల్లిపాయ ముక్కలు, నిమ్మకాయ రసం కూడా బియ్యం వేసి పైన పది నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత సన్న సెగ మీద మరో పదినిమిషాలు ఉంటే చాలు. ఉడికేటప్పుడు ఆవిరి పోకుండా చూసుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ బిర్యానీ రెడీ. తినేముందు చికెన్... అన్నం కలిసేలా కలియదిప్పాలి.





ఎన్టీఆర్ నటించిన మరో చిత్రం 'విశ్వరూపం' కూడా గురు-శిష్యుల బంధాన్ని మరింత బలంగా ఆవిష్కరించింది. ఈ సినిమాలో విద్యార్థులకు ప్రాణమైన మాష్టారిని విలన్లు పొట్టన పెట్టుకుంటే వారి ఆట కట్టించడానికి మరో రౌడీ ఎన్టీఆర్‌ని విద్యార్థులు తీసుకువస్తారు. కానీ ఎన్టీఆర్ ఆత్మ రౌడీ పాత్రలో ప్రవేశించి సినిమా అంతా ఆసక్తికరంగా నడిపిస్తుంది. 'నూటికో కోటికో ఒక్కరు... ఎప్పుడో ఎక్కడో పుడతారు. మాదేవుడు మీరే మాష్టారు' అనే పాట ఇప్పటికీ రోమాంచితం చేస్తుంది.

వెండితెరపై బలహీనపడుతున్న గురుశిష్యుల బంధం

బాసు

గురుశిష్యుల బంధం పవిత్రమైనది. ఈ బంధాన్ని ఆవిష్కరించే దిశగా ఎన్నో సినిమాలు వివిధ భాషల్లో వచ్చాయి. సినిమా అంతా గురుశిష్యుల బంధం మీదే నడవకపోయినా గురువు పాత్రలోనో, శిష్యుల పాత్రలోనో హీరోహీరోయిన్లు కనిపించి ఆ పాత్రల ఔచిత్యాన్ని ప్రేక్షకులకు తెలియజేయడం జరుగుతుంది. అల్లరిచిల్లరిగా తిరిగే ఆకతాయి విద్యార్థులను లక్ష్యంవైపు నడిపించే పాత్రల్లో సీనియర్ తారాగణం అద్భుత నటనను కనబరిచి ప్రేక్షకుల గుండెల్లో గురువులకు నిదర్శనంగా నిలిచిపోయింది.

గురువు పాత్రలకు హీరోలే కాదు క్యారెక్టర్ ఆర్టిస్టులుగా పేరొందిన అనేకమంది నటీనటులతో పాటు హాస్యపాత్రలను పోషించే నటులు కూడా ప్రాణం పోసేవారు. కాంతారావు, గుమ్మడి, మిక్కిలినేని వంటి సీనియర్ నటులతో పాటు అల్లు రామలింగయ్య, సూర్యకాంతం వంటివారు సైతం గురువు పాత్రలు చేసి శభాష్ అనిపించుకున్నవారే. ఎన్టీఆర్, ఎఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు వంటి అలనాటి అగ్రహీరోలందరూ గురువు పాత్రల్లో నటించి మెప్పించినవారే. అగ్రహీరోలు గురువు పాత్రలు వేస్తే హీరోయిన్లు శిష్యపాత్రలు వేయడం కామన్‌గా కనిపించేది.

గురువు పాత్రల విషయంలో ఎఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబు శిష్యపాత్రధారి అయిన హీరోయిన్‌తో జతకట్టే పాత్రధారులుగా కనిపించారు. ఎన్టీఆర్, కృష్ణంరాజు క్యారెక్టర్లు దీనికి భిన్నంగా వుండేవి. ఎన్టీఆర్ నటించిన 'బడిపంతులు' మంచి విజయాన్ని సాధించింది. ఆయన హీరోగా వెలుగొందుతున్న తరుణంలో 'బడిపంతులు' సినిమాను ఒప్పుకోవడమంటే చిన్న విషయం కాదు. ఏ హీరో అయినా యువ గురువు పాత్ర చేయడానికి సై అంటారు కానీ వృద్ధ బడిపంతులు పాత్ర చేయడానికి సై అన్న ఎన్టీఆర్ నిజంగా గ్రేట్. ఎందుకంటే ఆయన దృష్టిలో నటుడంటే ఏ పాత్రనైనా చేసి మెప్పించగలగాలి. ఆయన గట్స్‌కి అభినందనలు చెప్పాలి. అందుకే బడిపంతులు సినిమాలో ఆయనకు జోడీగా అంజలీదేవి నటించింది. సీతారాములంటే వీరే అన్నంతగా ముద్రపడిపోయిన ఈ జంట సగటు బడిపంతుల జీవితాన్ని ఆ రోజుల్లో ఆవిష్కరించడంలో పాత్రలకు ప్రాణం పోశారు. అందాల నటి శ్రీదేవి వీరికి మనవరాలిగా నటించడం విశేషం. ఇదే ఎన్టీఆర్ సినీజీవితం ప్రారంభంలో విజయావారి 'మిస్సమ్మ'లో కూడా గురువు పాత్రలను వేసినప్పటికీ దానిలో ఆ పాత్ర పేరుకే అన్నట్లు వుంటుంది. సావిత్రి సైతం ఎన్టీఆర్‌కి జోడీగా గురువు పాత్రలో నటించి మెప్పించింది. అయితే ఈ సినిమాలో జమునకు సంగీతం చెప్పే గురువుగా ఎన్టీఆర్ నటన అద్భుతం. ఎన్టీఆర్ గురువు పాత్రకు 'బడిపంతులు' చిత్రం నిలువుటద్దం. సగటు గురువుగా స్కూలు మాస్టారికి ఎదురయ్యే మేనేజ్‌మెంట్ కష్టాలు, వాటిని అధిగమించలేని తరుణంలో శిష్యులు ఆయనకు అందించే తోడ్పాటును ఈ చిత్రంలో హృద్యంగా చిత్రీకరించారు. 'భారతమాతకు జేజేలు..' అన్న పాట ఈ నాటికీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వినిపించడం 'బడిపంతులు' చిత్రాన్ని అజరామంగా నిలిపింది.

ఎన్టీఆర్ నటించిన మరో చిత్రం 'విశ్వరూపం' కూడా గురుశిష్యుల బంధాన్ని మరింత బలంగా ఆవిష్కరించింది. ఈ సినిమాలో విద్యార్థులకు ప్రాణమైన మాష్టారిని విలన్లు పొట్టన పెట్టుకుంటే వారి

ఆట కట్టించడానికి మరో రౌడీ ఎన్టీఆర్‌ని విద్యార్థులు తీసుకువస్తారు. కానీ ఎన్టీఆర్ ఆత్మ రౌడీ పాత్రలో ప్రవేశించి సినిమా అంతా ఆసక్తికరంగా నడిపిస్తుంది. 'నూటికో కోటికో ఒక్కరు... ఎప్పుడో ఎక్కడో పుడతారు. మాదేవుడు మీరే మాష్టారు' అనే పాట ఇప్పటికీ రోమాంచితం చేస్తుంది.

గురువు పాత్రలో నటించే మరో సిన్సియర్ నటుడు కృష్ణంరాజు. ఈయన సినిమాల్లో కూడా గురుశిష్యుల బంధమే ఎక్కువగా కనిపించేది. జులాయిలా తిరిగే విద్యార్థులను సరైన దారిలో పెట్టే పాత్రలో కృష్ణంరాజు 'అగ్గిరాజు' సినిమాలో మంచి మార్కులు కొట్టేశాడు. గురువు పాత్రలో సైతం 'రెబల్‌స్టార్'గా కృష్ణంరాజు చాలా సీరియస్‌గా నటించాడు.

ఏ నటుడికైనా పాత్ర ఏదైనా ఇట్టే దొరికేస్తుంది. కానీ గురువు పాత్ర పోషించాలంటే టైలర్‌మేడ్‌గా దొరికితే తప్ప లేకపోతే అది పండించడం కష్టం. అందుకే చాలామంది అగ్రహీరోలు గురువు పాత్రలకంటే శిష్య పాత్రల్లోనే కనిపించి తెగ అల్లరి చేస్తారు. అయితే అక్కినేని అరుపదుల వయసు దాటిన తర్వాత కూడా విద్యపై సందేశమిచ్చే 'కాలేజీ బుల్లోడు' లో స్టూడెంట్ పాత్రలో నటించి మెప్పించాడు. కృష్ణ, శోభన్‌బాబు, మురళీమోహన్ వంటి వారు ఎక్కువగా స్టూడెంట్ పాత్రలతోనే అల్లరి చేశారు.

చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లు కడా అనేక కాలేజీ పాత్రలను వేశారు. అయితే చిరంజీవి 'మాష్టర్' సినిమా ద్వారా చాలా పవర్‌ఫుల్ పాత్రతో ఆకట్టుకున్నాడు. 'మాస్టారూ... మాస్టారూ.. మాంచి లెక్చరు ఇచ్చారు' అనే పాటను స్వయంగా పాడి ప్రేక్షకులను ఆకట్టకున్నారు. స్టూడెంట్ పాత్రధారి అయిన సాక్షి శివానంద్ మాస్టారిని ప్రేమలోకి దించే సన్నివేశాలు ఈనాటి ట్రెండ్‌కి తగ్గట్లుగా వున్నాయి. అయినప్పటికీ చిరంజీవి హుందాతనం మాస్టారి పాత్రను బాగా ఎలివేట్ చేసింది. అల్లరి మూకల స్టూడెంట్ నాయకులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో మాస్టర్ పాత్ర ఆద్యంతం అలరించింది. వెంకటేష్ కూడా తన కెరీర్ స్పీడ్ అందుకుంటున్న సమయంలోనే 'సుందరకాండ' సినిమాలో లెక్చరర్ పాత్ర ధరించి మంచి మార్కులే కొట్టేశాడు. స్టూడెంట్ ప్రేమను తప్పని చెబుతూనే ఆమెకు జబ్బుని తెలిసి విలపించే మాస్టర్ పాత్ర ప్రేక్షకుల్ని కంట తడి పెట్టిస్తుంది. మాస్టర్, సుందరకాండ చిత్రాల్లో హీరోపాత్రలకు ముందే పెళ్లి జరిగిపోవడం పాత్రల ఔన్నత్యాన్ని పెంచాయి. నాగార్జున 'వారసుడు' సినిమాలో కాలేజీ స్టూడెంట్‌గా నటించి మెప్పించాడు. దీనిలో నగ్మా, నాగార్జున చేసే అల్లరి స్టూడెంట్స్ అల్లరిని ప్రతిబింబించింది. నాగార్జున నటించిన 'శివ' ఎన్నో కాలేజీ నేపథ్యాలతో సాగే చిత్రాలకు గైడ్‌గా నిలిచింది. దీనిలో నాగార్జున పాత్ర చాలా హుందా కలిగిన స్టూడెంట్‌ని పోలి వుండడం చాలా మందిని ఆకర్షించింది. పవన్‌కళ్యాణ్ తొలిచిత్రం 'అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషీ' చిత్రాలు కూడా కాలేజీ నేపథ్యంలో సాగిన అల్లరి స్టూడెంట్ చిత్రాలే.

గురుశిష్యుల చిత్రం కేవలం విద్యాసంస్థలకే పరిమితం కాదు. అందుకే అలనాటి 'పాతాళభైరవి' నుండి అగ్రహీరోలందరూ తమ తోటి నటీనటులతో కలిసి నటిస్తూ వస్తున్నారు. 'పాతాళభైరవి'లో ఎస్వీఆర్ - ఎన్టీఆర్, గురుశిష్యుల్లో ఎఎన్నార్ - కృష్ణ, 'తోడుదొంగల్లో' కృష్ణ - చిరంజీవి, 'మెకానిక్ అల్లుడు'లో ఎఎన్నార్ - చిరంజీవి, 'గూఢచారి 117'లో కృష్ణ -మహేష్‌బాబు, 'శంకర్‌దాదా జిందాబాద్'లో చిరంజీవి - శ్రీకాంత్... ఇలా అగ్రహీరోలు - అగ్రహీరోలు, అగ్రహీరోలు - యువహీరోలు కలిసి సాధించిన విజయాల్లో గురుశిష్యుల బంధం చక్కగానే కనిపిస్తుంది.

ప్రస్తుత యువ హీరోలందరూ స్టూడెంట్స్‌గానే ఎక్కువగా నటిస్తూ మాస్టర్లను, మేడమ్‌లను ర్యాగింగ్ చేయడం ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో గురు శిష్యుల బంధం బాగా బలహీనపడిపోయింది. ఎంతమాట పడితే అంత మాట అనేయడం, దానికి మాస్టర్లు సైతం బఫూన్లుగా ఒప్పేసుకోవడం నేటి సినిమాల్లో కనిపిస్తుంది. నేడు ఎక్కువగా మాస్టర్ల పాత్రలను కమెడియన్లు చేయడం వల్ల వాటి విలువ హాస్య స్థాయికి దిగజారిపోయింది. మేడమ్ పాత్రలకు సెక్సప్పీలు వున్న తారలను ఎంపిక చేయడంతో మాస్టర్లు - మేడమ్‌ల మధ్య, మేడమ్‌లు - స్టూడెంట్ల మధ్య డబుల్‌మీనింగ్ డైలాగుల ప్రవాహం జోరుగా కనిపిస్తుంది. దాంతో ఆ పాత్రల పట్ల సమాజంలో చులకనభావం కనిపిస్తోంది.

'ప్రతిఘటన' సినిమాలో నగ్న చిత్రం బోర్డుపై వేస్తే దానిపై విజయశాంతి వేటూరి వారి పాటతో వారిలో సిగ్గును, జ్ఞానాన్ని కలిగిస్తుంది. అలాంటి సన్నివేశాలు మచ్చుకైనా కనిపించని నేటి సినిమాల్లో సుమన్‌శెట్టి ఎంతో ఆశగా షకీలా టీచర్ వైపు చూడడం 'జయం' సినిమాలో కుర్రకారుని పిచ్చెక్కించింది. సినిమాలు చూసి చేస్తున్నారని బయట, బయట జరుగుతున్న వాటినే సినిమాల్లో పెడుతున్నామని సినీరంగ ప్రముఖులు చెప్పుకోవడం వింటుంటాం. నేడు నిజజీవితంలో కీచకుల్లా మారిపోతున్న గురువులున్నారు. కామ, ప్రేమావేశాలతో ఎంతకైనా తెగిస్తున్న విద్యార్థులూ కనిపిస్తున్నారు. రాను రాను గురుశిష్యుల బంధం సినిమాల్లో ఒరే... ఒరే... అనుకునే స్థాయికి దిగజారిపోతుంది.

సినిమా కేవలం మూడు గంటల వినోదం అని భావించినా నైతిక విలువలను వదిలి గురుశిష్యుల బంధాన్ని చూపించకూడదని గుర్తుంచుకోవాలి. గురుశిష్యుల బంధాన్ని బద్రపరిచే ఎన్నో సినిమాలను ముందు తరాలవారు అందించారు. వాటిలో కె.విశ్వనాథ్ 'శంకరాభరణం, సాగరసంగమం, స్వాతికిరణం' ఆణిముత్యాలు. అంతటి నిబద్ధతను పాటించకపోయినా గురుశిష్యుల బంధాన్ని అపహాస్యం కాకుండా చూస్తే మంచిది. అదే సినిమా గురుశిష్యులకు అందించే అపూర్వ కానుక.

★



క్రైమ్ కథ

నాటు తుపాకీ

అర్ధరాత్రి బయట మెట్లకింద నక్కాడు జాన్. మెట్లు పూలమొక్కలున్నాయి.తాను ఎవ్వరికి కనపడడు. కింద పోర్షన్‌లో లైట్ ఆపేసి పడుకోబోతున్నారు. మీద పోర్షన్ రెండే గదులున్నాయి. అందులో తను ఎటాక్‌చేసి దోచాల్సిన వాడున్నాడు. సాయంత్రం మార్కెట్‌లో లక్షరూపాయల నోట్లకట్ట ఎవరో ఇవ్వగా జేబులో కుక్కుకున్న పీలగా ఉన్నవాడిని చూసి వాడివెనుక పడ్డాడు. ఇల్లు తెలుసుకున్నాడు. అర్ధరాత్రి వరకు అక్కడా ఇక్కడా తచ్చాడి వచ్చాడు.ఎలాగైనా ఆ లక్ష కొట్టేయాలి. ఆ ఆత్రంలో ఉన్నాడు. ఈలోగా పైపోర్షన్‌లో లైట్ వెలిగినట్టు లైటింగ్ రోడ్డుమీద పడింది. మరింతగా మెట్లకింద నక్కాడు జాన్. పీలవ్యక్తి మెట్లమీదనుంచి కిందకుదిగాడు. వరండాలో ఉన్న డొక్కు బైక్ తీసుకుని వెళ్లిపోయాడు.

జాన్ మెట్లమీద పిల్లిలా మీదకు చేరి రూమ్‌తాళం చూసి సన్నగా నవ్వి ఇంత హీనమైన తాళం కప్పువేసాడేంటి అని చాకు మొనదోపి తిప్పితిప్పి ఓపెన్ చేసాడు.లోపల డిమ్ బల్బు వెలుగులో రెండు గదులు వెతికాడు. తాను వెతుకుతున్న లక్షరూపాయల నోట్లకట్ట కన్పించలేదు. అక్కడ రియల్ ఎస్టేట్కు సంబంధించిన లావాదేవీల కాగితాలున్నాయి. వీడెవడో ఏజంటు అని అనుకుని నిరాశగా గదిమధ్యలో నిలబడ్డాడు. టేబిల్‌మీద ఫోన్ మోగింది. దాని రింగు శబ్దానికి కిందున్న వారు లేస్తారని రిసీవర్ ఎత్తి చెవికి అదిమాడు.

"రేయ్ నీ మెట్లుకింద సంచి పెట్టాం. అందులో ఆరు కంట్రీ మేడ్ ఉన్నాయి. వాటిని వెంటనే అమ్మేసేయ్.నీఆర్డరు ప్రకారమే తెచ్చాం.పేమెంటుకు మూడురోజుల్లో వస్తాం"

అవతల వాడికి బదులుగా "ఊఁ" అని చెప్పి రిసీవర్ పెట్టేసి పరుగున వెళ్లి కిటికీలోంచి చూశాడు. అప్పుడే కారు ఒకటి ఇంటిముందు నుంచి కదిలింది.

జాన్ వెంటనే కిందకి దిగి మెట్లవెనుక చేరాడు.అక్కడ పడుంది ఒకచేతి సంచి.దాన్ని తీసుకుని బయల్దేరాడు. తనుంటున్న మురికివాడలో శిధిలమైన కొంపకు చేరాడు. అక్కడ సంచిలోంచి పిస్తోళ్లు తీసి యమానందంలో మునిగాడు. ఎవరె వరికి అమ్మాలో అని ఆలోచనలో పడ్డాడు. యాభై నుంచి లక్ష వరకు వెడుతుంది. వాటిని సంచిలో వేసేసి ఆగదిలో గచ్చు లేనందున మట్టి తవ్వి సంచితో సహా పాతేశాడు.ఆవెంటనే నిద్ర పోయాడు.

ఉదయం పదింటికి తెలివి వచ్చింది. తన బ్లాక్‌అండ్ వైట్ టీవీలో లోకల్‌న్యూస్ వేసి



అంతా కలిసి కారులో వెళ్లి మురికివాడలో జాన్ కొంపలో నిలబడ్డారు. మట్టినేలలోంచి సంచి తీసి తలా ఒకపిస్తోలు ఇచ్చి డబ్బుకోసం చేతులు చాచాడు.వారిలో ఒకడు పిస్తోలు జాన్ తలకు గురిపెట్టి సంచిలో మిగిలిన ఆరవ పిస్తోలు తీసుకుని బయటికి ఈడ్చుకుపోయారు. వంతెనమీదకు తీసుకుపోయి అక్కడ జాన్‌ను డొక్కలోకాల్చి కిందపారుతున్న ప్రవాహంలోకి నెట్టేశారు. ప్రాణా లతో ఒడ్డెక్కిన జాన్‌ను తీరప్రాంతంవారు పోలీసులకు అప్పగించారు.

చూశాడు.అందులో రాత్రి తాను లక్షకోసం వెళ్లిన ఇల్లును, మెట్లును చూపిస్తుంటే గుడ్లప్పగించాడు. ఆయుధాలమ్ముతున్న నేరంపైన పీలగాడిని పోలీసులు అరెస్టు చేసి నడిపిస్తున్నారు. అతడు ఏమిచెబుతున్నా వినడం లేదు. ఇల్లంతా పీకిపందిరేశారు.అక్కడ తాను తాగిపారేసిన సిగరెట్టు పీకను రుమాల్‌వేసి సేకరించాడో పోలీసు.

జాన్‌కు భయం వేసింది. మట్టినేలమీద అరడుగు ఎత్తులో ఉన్న తన కుక్కిమంచం మీదనుంచి లేచి తాను రాత్రి అక్కడ పాతిపెట్టినచోటును మరింతగా చదునుచేసి మరోసారి టీవీలో తలపెట్టాడు. రాణాలో పోలీసులతో నిజం చెప్పేశాడు పీలగాడు. పదిమందివరకు పిస్తోలు కొంటామనేవారిని తీసుకువచ్చి నిలబెట్టారు. జాన్ టివిలో చూశాక తనవద్దఉన్న పిస్తోళ్ల అమ్ముకోవడం తేలికే. ఇంతమందికి కావాలా?వారంతా వ్యాపారులే. బహుశా రివాల్వర్ ఉండడంకూడా ఒక స్టేటస్ ఏమో అని అనుకుని అమ్ముకునేదారులు వెతికాడు.

పీలగాడికి ఆయుధాలు అమ్మే ముఠాను కూడా పోలీసులు అరెస్టుచేసారు. వారు నిజం చెబుతున్నా పోలీసులు నమ్మడం లేదు. ఆయుధాలు ఎక్కడ అని వారిని చావగొట్టి కోర్టులో నిలిపి రిమాండుకు పంపేశారు.

జాన్ నైట్‌క్లబ్‌లో డబ్బు మంచినీళ్లలా ఖర్చుచేస్తున్న ఒక యువకుడిని మాటల్లోకి దించి తనవద్ద పిస్తోలు అమ్మకానికి ఉందని చెప్పడం అతడు కావాలని అడ్వాన్సుగా పదివేలు ఇచ్చేయడం అంతా క్షణాల్లో జరిగిపోయింది. మరుసటిరోజు రాత్రికి పిస్తోలు ఏర్పాటు చేస్తామన్నాడు.అనుకున్నట్టే పిస్తోలుతో వచ్చాడు. ఈసారి ఆ యువకుడు చుట్టూ మరి నలుగురున్నారు. వారంతా లోగొంతుతో తలా ఒక పిస్తోలు కావాలన్నారు.

ముందు దీని సంగతి తేల్చండని వారికి పిస్తోలు ఇచ్చాడు వారు అనుకున్న ప్రకారం నోట్లకట్ట అందించారు. జాన్‌కు వారిపై నమ్మకం పెరిగింది. "మీరెవరు? మీకు పిస్తోళ్లతో పనేంటి?"

వారిలో ఒకడు చెప్పాడు "రివాల్వర్ కొనే వ్యక్తి పోలీసాఫీసర్ కొడుకు. మరి ముగ్గురం ప్రముఖుల బిడ్డలమే. నేరాలు చేసి డబ్బు సంపాదించాలనే కాన్సెప్టులో ఉన్నాం. నీదయతో తలా ఒక పిస్తోలు సమకూర్చుకున్నాం. యమానందంగాఉంది."

ఇలాంటివారు కొనడం మనకే మంచిది అని అనుకుని "పదండి ఇప్పుడే మీకు పిస్తోళ్లు ఇస్తాను" అని లేచాడు జాన్.

అంతా కలిసి కారులో వెళ్లి మురికివాడలో జాన్ కొంపలో నిలబడ్డారు. మట్టినేలలోంచి సంచి తీసి తలా ఒకపిస్తోలు ఇచ్చి డబ్బుకోసం చేతులు చాచాడు. వారిలో ఒకడు పిస్తోలు జాన్ తలకు గురిపెట్టి సంచిలో మిగిలిన ఆరవ పిస్తోలు తీసుకుని బయటికి ఈడ్చుకుపోయారు. వంతెన మీదకు తీసుకుపోయి అక్కడ జాన్‌ను డొక్కలోకాల్చి కిందపారుతున్న ప్రవాహంలోకి నెట్టేశారు. ప్రాణాలతో ఒడ్డెక్కిన జాన్‌ను తీరప్రాంతంవారు పోలీసులకు అప్పగించారు. అక్కడ జాన్ ఏమి దాచకుండా చెప్పేశాడు.

పోలీసులు ప్రముఖుల బిడ్డలను క్షణాల్లో వలవేసి పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. జాన్ కోలుకున్నాక అతడిముందు యువకులను నిలిపి కోర్టు ముందుపెట్టారు.

- యర్నాగుల సుధాకరరావు

కుర్చీ+లు



మీకు ఒక కుర్చీ కావాలనుకోండి. తెచ్చుకుని వేసుకుంటారు. మరి రెండు కుర్చీలు కావాలంటే... లేచెళ్లి తెచ్చుకోవాల్సిందే. కానీ వెళ్లకుండానే రెండు కుర్చీలు వచ్చే వీలుంది! ఏంటలా చూస్తున్నారు? అర్రే... మీ ముందున్నవి అవేనండీ. చకచకా వేసుకోవచ్చు. గబాల్న ముడిచేయొచ్చు. ఐడియా బావుందికదూ. ఎక్కువ స్థలం అవసరం లేదు. అవసరానికి వాడుకుని అలా ముడిచేయొచ్చు.

ఎంత పొడవో!

పద్నాలుగేళ్ల పిల్లలు సాధారణంగా ఎంత పొడవుంటారు? పొడవు గురించి అడిగితే కొందరికి ఇట్టే కోపం వస్తుందిగానీ... ఇక్కడ కనిపిస్తున్న ఈ బ్రెజిల్ మెరుపుతీగ పేరు ఎలిసా సిల్వా. వయసు 14 ఏళ్లు. ఎత్తు... కూసింత ఎక్కువే. ఎంతంటారా! ఆ...ఎంతా... సింపుల్‌గా 6 అడుగుల 9 అంగుళాలే. వా...మ్మో... అంత ఎ...త్తా?! అనుకోకండి. తనకు ఆరోగ్యపరమైన సమస్య మూలంగానే అ...లా... పెరిగిపోతోంది. అదీ ఏడాదికి 15 సెంటీమీటర్ల చొప్పున. చిన్నప్పుడు ఎలిసా మామూలుగానే పెరిగింది. పదకొండవ ఏట అడుగెట్టిన దగ్గర నుంచే ఈ పొడవు సమస్య వచ్చి పడింది. విపరీతంగా పెరగసాగింది. తోటి వాళ్లందరిలోకి చాలా పొడవుగా వుంటుంది. కేవలం ఈ సమస్య వల్లే తను స్కూలు మానేయాల్సి వచ్చింది. మరి స్కూలు బస్సులో ఎక్కాలంటే ఇబ్బందిగా వుండేది. నిలబడితే బస్సు టాప్ తగిలేది. పైగా కాళ్లు, కళ్లు, జాయింట్ నొప్పులు. వీటికి తోడు ఊరకే కోపం వస్తుంది. ఎందుకో తెలీదు. ఎలిసా జాలరి కుటుంబంలో ఏడుగురి సంతానంలో ఒకరిగా పుట్టింది. తోబుట్టువులంతా మామూలుగానే వుంటారు. తను మాత్రమే పొడవు సమస్యతో సతమతమౌతోంది. పేదరికం కారణంగా ఆమెకు చికిత్స చేయించలేని తల్లిదండ్రులు ఏం చేస్తారుమరి!



జైల్లో అందాలపోటీలు

అందాలపోటీలు రకరకాల స్థాయిల్లో జరగడం చూస్తుంటాం. నిర్వాహకులు పెట్టిన అన్ని పరీక్షల్లో నెగ్గిన వారిని అందాల కిరీటం వరిస్తుంటుంది. విజేతలను అందాలరాణులని పిలుస్తుంటారు. ఇక వారికి లభించే గుర్తింపు అంతా ఇంతా కాదు. ఈ పోటీలు వివాహితులకు, గర్భిణీలకు కూడా పెడుతున్నారని వార్తలొస్తున్నాయి (ఇలాంటి పోటీలు మగవారికీ జరుగుతుంటాయ్. వాటిని బాడీ బిల్డింగ్ పోటీలంటున్నారు). కాకపోతే ఈ పోటీలు ఇప్పుడు తాజాగా జైల్లో కూడా జరుగుతున్నాయి. ఏంటీ జైల్లో అందాల పోటీలా... ఎక్కడబ్బా... అని ఆశ్చర్యపోకండి. గౌటెమాలా నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో వున్న మహిళా జైల్లో జరిగాయి. ఇందులో మొత్తం 135 మంది వున్నారు.

అయస్కాంత మహిళ

కొంత మంది అంటుంటారు 'ఆ చూపుల్లో అయస్కాంతం వుంది' అని. అది నిజమో కాదో తెలీదుగానీ... ఈ ఫొటోలో కన్పిస్తున్న మహిళ బ్రిండా అలిసన్‌కు మాత్రం శరీరమంతా అయస్కాంత శక్తి వుంది. చిన్న చిన్న నట్టులు, బోల్టులు, తాళాలు, పెన్ను క్యాప్పులు వంటివి ఆమె శరీరం మీద పెడితే చాలు. అలా అతుక్కుపోతాయి. కింద పడనే పడవు. మనం ఇంటి తాళాలు పోగొట్టుకొని ఎన్ని సార్లు ఇబ్బంది పడ్డామో గుర్తుకొస్తే నవ్వొస్తుంది. ఎందుకంటే ఈమెకా సమస్యే లేదు. తాళాలను అలా వంటిమీద ఎక్కడ పెట్టినా అలా వుండిపోతాయికదా. ఎందుకిలా జరుగుతోందంటే... ఆమె శరీరంలో అయస్కాంత శక్తి వుంది. దాని వల్లే ఈ ఆకర్షణ అంతా. అయితే ఆమె అలా నడిచొస్తుంటే ఇలా ఇనుప వస్తువులు ఎగురుకుంటూ వచ్చి అతుక్కుంటాయనుకోకండి. అలా మాత్రం జరగట్లా ప్రస్తుతానికి. కాకపోతే ఆమె మీద వుంచిన వస్తువులు మాత్రం అలా అతుక్కుని వుంటాయంతే. అయితే ఈ అయస్కాంత శక్తి ఎప్పుడూ ఒకేలా వుండదు. హెచ్చుతగ్గులుంటాయి. ఒక్కోసారి ఆమె దగ్గరగా వచ్చినప్పుడు బల్బులు పేలిపోతాయి. కారు హారన్ దానంతట అదే మోగుతుంది. టీవీ పాడైపోతుంది. చిన్నప్పుడైతే టీవీ బాగుచేసే అబ్బాయి ఎప్పుడూ వీళ్ల ఇంటి పరిసరాల్లోనే వుండాల్సి వచ్చేదట. మరి తరచుగా పాడైపోతుంటే ఏం చేస్తారు? మరో విశేషమేంటంటే... చిన్నతనంలో అమ్మానాన్నలు ఆమెకు వాచీలు కొనివ్వడం మానేశారు. ఎందుకంటే ఈమె చేతికి పెడితే అది పనిచేయడం మానేసేది. అందుకన్నమాట. ఇది అయస్కాంత మహిళ సంగతులు.



అతి పెద్ద బౌద్ధాలయం

బోరోబుదూర్



ప్రపంచంలోకెల్లా అతి పెద్దదయిన బౌద్ధ దేవాలయం ఎక్కడ వుంది? జపాన్, చైనా, థాయ్‌లాండ్ ...లో లేదు. మరెక్కడ వుంది? జావా ద్వీపంలో వుంది. ఇండోనేషియాలోని ప్రజలలో అధిక సంఖ్యాకులు ముస్లిములే. అయినప్పటికీ ప్రపంచంలోకల్లా బ్రహ్మాండమైన బుద్ధదేవాలయం అక్కడే వుంది. మధ్యజావాలో ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టు అనిపించే అందమైన లోయ ఒకటి కనిపిస్తుంది. అందులో ఠీవీగా నిలబడిన అగ్నిపర్వతాలు దర్శనమిస్తాయి. వాటి ముంగిట నిర్మించిన ఆలయమే "బోరోబుదూర్". ఇదే ప్రపంచంలోకెల్లా అతిపెద్ద బౌద్ధాలయం.

పర్వత చక్రవర్తులుగా ప్రసిద్ధిచెందిన శైలేంద్ర వంశానికి చెందిన రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారు. బ్రహ్మాండమైన ఈ కట్టడ నిర్మాణం 750 - 850 సంవత్సరాల మధ్య కాలంలో జరిగినట్లు చరిత్రకారుల అంచనా. బోరోబుదూర్ ఆలయాన్ని చూసినవారెవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. దాని ఆకారం అలా వుంటుంది మరి. ఈ ఆలయంలోని స్థూపాన్ని నిర్మించడానికే 60,000 క్యూబిక్ మీటర్ల రాయి అవసరమైంది. ఎటువంటి లోపాలు లేని అంత పెద్ద శిలలను ఆ రోజుల్లో ఆ ప్రదేశానికి ఏలా చేర్చారా అనేది ఈ నాటికీ ఊహకందదు. కొన్ని వందల మంది శిల్పులు అహోరాత్రాలు శ్రమపడి అద్భుతమైన ఈ స్థూపాన్ని సృష్టించారు. ఆలయ గోపురాన్ని ఆరు అంతస్థులుగా నిర్మించారు. ప్రతి అంతస్థును అపూర్వమైన శిల్పకళాశోభతో మెరిసిపోతూ వుంటుంది. ఘంటాకారంలో వున్న చిన్నచిన్న మందిరాలలో కూర్చునివున్న బుద్ధ విగ్రహాలు ఈ అంతస్థులలో అనేకం వున్నాయి. ఈ బుద్ధ ప్రతిమలను తాకినవారికి మంచి జరుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. 27 వేల చదరపు అడుగుల కైవారంలో నిర్మించిన కింది గ్యాలరీలన్నీ బుద్ధుని జీవితానికి సంబంధించిన శిల్ప దృశ్యాలతో మనోహరంగా శోభిస్తూ వుంటాయి. ఆలయ ప్రాంగణంలోనూ కుడ్యాలపైనా ఇంకా ఇతర చోట్ల మొత్తం 470కి పైగా బుద్ధ ప్రతిమలు బోరోబుదూర్‌లో వున్నాయి. నాగరికత, జన సమ్మర్దం బోరోబుదూర్ వైపు విస్తరించకపోవడంతో ఈ ప్రాంతం ఇంకా పచ్చదనంతో పరవళ్లు తొక్కుతోంది. ఆలయ మధ్యభాగంలో వు మహాస్థూపం ఆకాశాన్ని తాకుతోందా అనిపిస్తుంది.

ఒకసారి జావాలో ప్రజ్వరిల్లిన అగ్నిపర్వతాల ప్రభావం బోరోబుదూర్ ఆలయం మీద కూడా పడింది. అగ్ని పర్వతాలు విరజిమ్మిన భస్మరాశి ఈ ఆలయం కప్పేసింది. అలా బూడిద కుప్పల కింద కొన్ని శతాబ్దాలపాటు వుండిపోయింది. 1814వ సంవత్సరంలో అప్పటి జావా గవర్నరు సర్ స్టాంఫోర్డ్ రాఫిల్స్ ఆలయ ఉద్ధరణకు పూనుకుని తవ్వకాలకు ఆజ్ఞాపించాడు. భస్మరాసులను తవ్విపోసి ఆలయాన్ని వెలికితీశారు. తర్వాత 1907వ సంవత్సరంలోఅప్పట్లో జావాను పరిపాలించిన డచ్‌వారు ఆలయ పునర్నిర్మాణానికి పూనుకుని చాలా మరమత్తులు చేయించారు. కానీ ఆలయానికి అంతులేని అపకారాన్ని కూడా చేశారు. అప్పట్లో జావా సందర్శించిన థాయ్‌లాండ్ చక్రవర్తి మెహర్బానీ కోసం ఆయనకు బహుమానంగా బోరోబుదూర్‌లోని అమూల్యమైన శిల్పాలను అనేకం సమర్పించుకున్నారు అప్పటి డచ్ ప్రభుత్వం వారు. దాదాపు ఎనిమిది బండ్ల నిండుగా ఆలయ శిల్పాలను, అద్భుతమైన బుద్ధ విగ్రహాలను థాయ్‌లాండ్‌కు తరలించారు. అవన్నీ కూడా యథాతథంగానే వుండివుంటే ఆలయ అత్యంతాద్భుత సౌందర్యంతో నిండివుండేది. వీక్షించడానికి వేయి కనులున్నా చాలవనే చెప్పుకోవచ్చు. అయినా ఇప్పటికీ బ్రహ్మాండమైన తన ఆకారంతో అద్వితీయ శిల్పకళా సౌందర్యంతో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూనే వుంది బోరోబుదూర్ బుద్ధదేవాలయం.

ఈ దేవాలయంలోకి ప్రవేశించేముందే భక్తులకు మరిరెండు ఆలయాలు దర్శనమిస్తాయి. అసలు ముందు ఈ ఆలయాలను సందర్శించిన తర్వాతే బోరోబుదూర్ ఆలయంలోకి వెళ్లడం ఆచారం. ఈ రెండు ఆలయాలలో మొదటిది మెండట్ ఆలయం. ఇది కూడా బుద్ధుని ఆలయమే. ఇందులో కూర్చొనివున్న బ్రహ్మాండమైన బుద్ధదేవుని విగ్రహం వుంది. ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ఈ బుద్ధుడు మామూలు ఇతర బుద్ధవిగ్రహాలలో మాదిరిగా పద్మాసనం వేసుకుని నిమీలిత నేత్రాలతో కూర్చొని వుండడు. మామూలుగా కూర్చుని వున్నట్లు వుంటాడు. బోరోబుదూర్ ఆలయంలోకి వెళ్లేముందు భక్తులు మెండట్ బుద్ధుణ్ణి అర్చించిన తర్వాతే ముందుకు వెళతారు. మెండట్ తర్వాత కాండీపవాన్ అనే గుడి కనిపిస్తుంది. ఇది ధనాధిపతి అయిన కుబేరుని గుడి. ఈ గుళ్లో కొలువుతీరిన స్వామి కుబేరుడే. బౌద్ధులు కుబేరుణ్ణి అదృష్టదేవతగా భావించి అర్చిస్తూ వుంటారు. ఈ దేవాలయాల వల్ల కూడా బోరోబుదూర్ ఆలయం యొక్క అందం ప్రవిత్రతా ద్విగుణీకృతమై వుంటాయి. ఆ కారణంగానే ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించడానికి విదేశాల నుండి కూడా భక్తులు జావా ద్వీపం వస్తుంటారు.

జావా చాలా అందమైన ద్వీపం. ఉత్సాహం, డబ్బూ వుండాలి కానీ ఇక్కడికి చాలా తేలికగా చేరుకోవచ్చు. జావాలో అడుగు పెట్టిన తర్వాత ఎక్కడికయినా అతి సౌకర్యంగా బస్సులలో ప్రయాణించవచ్చు. రైళ్ల సౌకర్యం కూడా వుంది.

★

రకరకాల మ్యూజియంల గురించి విని వుంటారు. బొమ్మలు, తుపాకులు, వాచ్లీలు, రాజులు వాడిన వస్తువులు, బట్టలు, ఎక్కడెక్కడి నుంచో సేకరించిన అలంకరణ సామాగ్రి, కారులు, యుద్ధ సామాగ్రి, బంగారు నగలు, మత్తు పదార్థాలు...వంటివాటిని మ్యూజియంలలో చూస్తుంటాం. మరి వినాయకుడి మ్యూజియం గురించి విన్నారా? లేదా! థాయ్‌లాండ్‌లో వుందండీ బాబూ. మనం ఇప్పటికిప్పుడు అక్కడికెళ్ళి చూడలేకపోయినా... వినాయక చవితి సందర్భంగా ఆ విషయాలు తెలుసుకుందామా.

గణేష్ మ్యూజియం

థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు వెళితే చాలు. బౌద్ధ ఆలయాలు ఎన్ని కనిపిస్తాయో. అలాగే అక్కడ అనేక అందమైన ప్రదేశాలున్నాయి. వాటిలో కొన్ని మాత్రం మనస్సుకు హత్తుకుపోతాయి. అందులో ఛాంగ్మయ నగరం ఒకటి. ఇది థాయ్‌లాండ్ లోని అతి పెద్ద నగరం. బ్యాంకాక్‌కు 700 కిలోమీటర్ల దూరంలో వుంది. చుట్టూ కొండలు, జలపాతాలు, నీటి కొలనులు, వాగులు...వాహ్... ముగ్ధ మనోహరంగా వుంటుంది. ఎన్నో అద్భుత దృశ్యాలు మనస్సును కట్టిపడేస్తాయి. అవన్నీ చూస్తూ అలా అక్కడే వుండిపోవాలనిపించినా ఆశ్చర్యంలేదు.షాపుల్లో కూడా బ్రహ్మ, వినాయకుడు, బుద్ధుడి విగ్రహాలే ఎక్కువగా కనిపిస్తుంటాయి.

ఛాంగ్మయలో అత్యంత ఎక్కువగా ఆకట్టుకునేది వినాయకుడి మ్యూజియం. ఇది ఓ ప్రయివేటు మ్యూజియం. ఇక్కడ ఇండియా, శ్రీలంక, లావోస్, మయన్మార్, బర్మా వంటి పలు దేశాల నుంచి సేకరించిన గణేష్ విగ్రహాలు, బొమ్మలు, పెయింటింగులు...వెయ్యికి పైగా వున్నాయి. మూడు గదుల్లో వీటిని భద్రపరిచారు. రాయి, చక్క, పేపర్‌తో తయారు చేసిన ఈ విగ్రహాలు, పెయింటింగులు చాలా అందంగా వుంటాయి. రకరకాల సైజుల్లో కనిపించే ఈ గణేష్ విగ్రహాలు ఎంతగానో ఆకట్టుకుంటాయి. మూడవ గదిలో మాత్రం అతి పెద్ద వినాయక విగ్రహాలున్నాయి. అందులో వినాయకుడు, ఆయన వాహనం మూషికం ప్రధానమైనవి. ఆయన భార్యలు సిద్ధి, బుద్ధితో పాటు పుత్రులు సుఖం, సౌఖ్యం విగ్రహాలు కూడా అక్కడ వున్నాయి. అంతేనా! శివుడు, నవగ్రహాలను కూడా అక్కడ ప్రతిష్టించారు. వినాయకుడి గురించిన పురాణ గాథలు అక్కడ వుంటాయి. బహుశా ప్రపంచం మొత్తం లోకి ఇదే ఏకైక గణేష్ మ్యూజియం అయివుంటుంది.

సంవత్సరానికోసారి ఇక్కడ గణేష్ ఉత్సవాలు జరుగుతుంటాయి. 300 మంది వరకు హాజరౌతుంటారు. అక్కడ సమీపంలోనే వినాయకుడి బొమ్మలతో కూడిన షాపు ఒకటి వుంటుంది. అందుల్లో టీషర్టులు, కీచైన్లు వంటివి లభిస్తాయి. ★



గణేష్ మ్యూజియం



అంతర్జాలంలో తెలుగు తోవ...

- రాజు కెవెక్స్



'దేశ భాషలందు తెలుగు లెస్స'...అని శ్రీకృష్ణదేవరాయలు

'సుందర తెలుగు'... అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతీయార్

'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'... అని పాశ్చాత్య సాహితీవేత్తలచే ప్రశంసలందుకున్న మన తెలుగు భాష 'తేనె కన్నా తీయనిది' అంటూ మురిసిపోవడానికో, కవితలల్లుకోడానికో, పాటలు పాడుకోడానికో పరిమితం కాకుండా తెలుగు భాషాభివృద్ధికి పాటుపడి, భావితరాలకు తెలుగు వారసత్వ సంపదను అందివ్వాల్సిన అవశ్యకత నేడు ఎంతైనా వుంది. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. పాఠశాలల్లో సైతం తెలుగులో మాట్లాడిన పిల్లలు దెబ్బలు తింటున్న దుస్థితి నేడు నెలకొని వుంది గనుక. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఎక్కడో ఉద్యోగాలు చేసుకుంటూ... తెలుగు భాషావ్యాప్తి కోసం, మాటల్లోనూ రాతల్లోనూ నెమ్మది నెమ్మదిగా నిర్లక్ష్యానికి గురవుతోన్న మాతృభాషను కాపాడుకునేందుకు అంతర్జాలం వేదికగా అనేక పరిశోధనలు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే తెలుగు యూనికోడ్ ఆవిర్భవించింది.



అంతర్జాలం ద్వారా తెలుగు భాష వ్యాప్తి, తెలుగు బ్లాగులకు ప్రాచుర్యం కల్పించడం కోసం విశేషంగా కృషిచేస్తున్న వారిలో 'ఇ-తెలుగు' సంస్థను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఇ-తెలుగు అనేది కంప్యూటర్లు, జాలం, అంతర్జాలంలో తెలుగును వ్యాపింపజేయాలనే ధ్యేయంతో పనిచేసే లాభాపేక్షలేని సంస్థ. ఇంగ్లీషు రాని సగటు తెలుగువాడు కూడా తన అవసరాలకి కంప్యూటర్లను, అంతర్జాలాన్ని వాడుకోగలగాలనే ఉద్దేశ్యంతో ఇ-తెలుగు సంస్థ కృషి చేస్తోంది. అందుకుగాను అనేక కార్యక్రమాల్లో భాగంగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా వుండే వర్క్‌షాప్‌లను చేపట్టింది. వివిధ అంశాలపై తగు సమాచారం ఇవ్వడమే కాకుండా అనేక సాంకేతిక, సాంకేతికేతర విషయాల్లో తక్షణ సహాయం అందించడంలో భాగంగా అనేక తెలుగు సాంకేతిక సదస్సులు, ప్రచారాలను వీరు నిర్వహిస్తున్నారు.

అంతర్జాలంలో సాధారణంగా అందరూ ఇంగ్లీషునే ఉపయోగిస్తుంటారు. వెబ్‌సైట్స్, ఇమెయిల్స్, ఛాటింగ్ వంటివాటికోసం ఇంగ్లీష్ తప్పనిసరి. ఎందరో తెలుగు భాషాభిమానుల కృషి ఫలితంగా పేపరుమీద రాసినంత సులువుగా ఎటువంటి సాఫ్ట్‌వేర్ లేకుండా అంతర్జాలంలోనూ రాసే అనేక ఉపకరణలు తయారు చేశారు. తరతరాలకు ఉపయోగపడే విజ్ఞాన సర్వస్వం వికీపీడియా దేశభాషలన్నిటిలోనూ అగ్రస్థానంలో వుంది. అంతర్జాలంలో ఈమధ్యకాలంలో వచ్చిన మరో సాంకేతిక విప్లవం తెలుగు బ్లాగులు. డైరీ రాసుకున్నట్లుగా ఇందులో మన ఆలోచనలు, అభిరుచులు, సామాజిక సంఘటనలపై మన అభిప్రాయాలు వెలిబుచ్చే వేదిక బ్లాగులు. దీనికి అవసరమైన ఉపకరణాలను రూపొందించడంతో తెలుగు యూనికోడ్ కేంద్ర బిందువుగా మారింది. తెలుగు తెలిసిన అంతర్జాలం వినియోగదార్లలో ఉచితంగా లభించే తెలుగు ఉపకరణాల గురించి, తెలుగులో కూడా ఇ-మెయిల్ చేయవచ్చని తెలిసింది కేవలం 20శాతం మందికి మాత్రమే.

తెలుగు భాష వాడుక అనేది ఇప్పుడు అంతర్జాలంలోనూ ప్రాముఖ్యతను సంతరించుకుంది. కంప్యూటర్ అనగానే అదంతా ఇంగ్లీషులోనే వుంటుంది, అది మనకు మింగుడు పడదు, అదో బ్రహ్మ పదార్థం అనుకోవడం అపోహ మాత్రమే. నాలుగైదేళ్ళ క్రితం వరకు ఇందులో కొంత వాస్తవమున్నా... ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రముఖులైన తెలుగు భాషాభిమానులు ఆ అపోహలను అపోహలనే తేల్చేశారు. ప్రస్తుతం అంతర్జాలంలో తెలుగు భాష విరివిగా వాడుకలో వుంది. బ్లాగ్‌లు, వెబ్‌సైట్‌లు, పత్రికలు (వెబ్‌జైన్స్) అచ్చ తెలుగులో లభ్యమవుతున్నాయి. ఇప్పుడు కంప్యూటర్‌లో తెలుగు చాలా సులువుగా రాయవచ్చుననే విషయం ఇంకా చాలామందికి తెలియదు. 'తెలుగు భాషకు ప్రాచీన హోదాయే కాదు సాంకేతిక హోదా కూడా లభించిందని' తెలుగు భాషావ్యాప్తి కోసం కృషి చేస్తున్న అనేకమంది సాంకేతిక నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఈ వాడుకను గ్రామస్థాయి వరకు తీసుకెళ్ళాల్సిన అవసరం వుంది.

ఈనాడు కంప్యూటర్, అంతర్జాలం వాడకం గణనీయంగా పెరుగుతోంది. స్కూలు పిల్లలకు కూడా కంప్యూటర్ పాఠాలు, ప్రాజెక్టులు తప్పడంలేదు. దానికోసం తల్లిదండ్రులు ఇంట్లో కంప్యూటర్, జాల అనుసంధానం ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలు సరే తమ అవసరాల కోసం కంప్యూటర్ వాడుకుంటున్నారు.

గ్యాస్‌బుకింగ్ దగ్గర నుండి టికెట్ బుకింగ్ వరకూ అంతా కంప్యూటర్‌లోనే జరిగిపోతోంది. అదంతా ఇంగ్లీషులోనే వుంటుందనేది వేరే చెప్పనక్కరలేదు. ఇదంతా వాడుక భాషలో లభ్యం కావాలి. సామాన్యుడు సైతం దీన్ని ఉపయోగించుకోగలిగే విధంగా తెలుగు భాష వ్యాప్తికి కృషి జరగాలి. ఆ దిశగా జరిగిన కృషి ఫలితమే లేఖిని (http://lekhini.org), బరహ (http://www.baraha.com), క్విల్‌ప్యాడ్ (http://www.quillpad.in/editor.html), యంత్రం (http://type.yanthram.com/te) వంటి పనిముట్ల ఆవిష్కరణ. వీటి సాయంతో ఇంగ్లీషు రాసినంత సులువుగా తెలుగు కూడా ఎటువంటి ఖర్చు లేకుండా రాయవచ్చు. అంతేకాకుండా అను ఫాంట్స్ వంటి వాటికి కూడా ఇంటర్నెట్‌లో కన్వర్షన్స్ లభ్యమవుతున్నాయి. బ్లాగులు, ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారు తాము మాట్లాడుకున్నంత సులువుగా కంప్యూటర్‌లోనూ తెలుగు రాయగలుగుతున్నారు. సమాచార, విషయ పరిజ్ఞానాన్ని అతివేగంగా విస్తరింపజేస్తున్నారు. తెలుగు వాడుక ఒక వెల్లువలా నలుదిశలా విస్తరిస్తోంది. అంతర్జాలం సెర్చ్ ఇంజన్లు సైతం తెలుగు భాషను గుర్తించడం వల్ల మనకు కావలసిన సమాచారం తెలుగులో లభ్యమవుతోంది. చివరకు జీమెయిల్, యాహూ మెయిల్ తోపాటు ఆర్కుట్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక చర్చావేదికలు కూడా తెలుగులోనే లభ్యమవుతున్నాయి. చివరకు ఫైర్‌ఫాక్స్ (మంటనక్క), ఒపెరా వంటి అంతర్జాల విహారిణి (ఇంటర్నెట్ బ్రౌజర్)లు కూడా తెలుగులో లభ్యమవుతున్నాయి. చివరకు బ్లాగులు, వెబ్‌సైట్లను కూడా చదువరులకు అందుబాటులో వుండేలా ఒకదగ్గరకు చేర్చుతున్నారు. కూడలి, జల్లెడ, హారం, మాలిక, తెలుగుబ్లాగర్స్ వంటి సైట్లలో వీటిని పొందుపరుస్తున్నారు.

అంతర్జాలంలో తెలుగు వెలుగుల వెనుక ఎందరో సాంకేతిక నిపుణుల కృషి వుంది. అటువంటివారిలో వీవెన్ ఒకరు. తెలుగు బ్లాగర్లకు సుపరిచితమైన పేరు వీవెన్. ఈయన రూపొందించిన బ్లాగ్ ఎగ్రిగేటర్ 'కూడలి' (http://koodali.org/). తెలుగు బ్లాగుల్ని వెలుగులోకి తీసుకొచ్చిన పరిచయవేదిక ఇది. వీవెన్ తయారుచేసిన మరో ఉపకరణం లేఖిని. ఇవాళ బాగుల్లో తెలుగు అక్షర సోయగం గుబాళిస్తోందంటే లేఖిని వంటి ఉపకరణాలే కారణం. అంతర్జాలంలో తెలుగు వాడకం కోసం సేవలందించే 'ఇ-తెలుగు' సంస్థ అధ్యక్షుడు కూడా అయిన వీవెన్ - 'తెలుగు భాషపై అభిమానం... తెలుగు బ్లాగులు ప్రజలకు చేరువకావాలనే ఆకాంక్షే 'కూడలి' రూపకల్పనకు కారణం. 2006లో మొదలైన ఈ 'కూడలి'లో ప్రస్తుతం 2,500వరకూ బ్లాగులున్నాయి. ఈమధ్యకాలంలో కొత్తగా రోజుకు నాలుగైదు బ్లాగులు జతకలుస్తున్నాయని' వీవెన్ అంటారు. మొదట్లో తెలుగు వెబ్‌సైట్ల రూపకల్పన జరగాలంటే ఎంతో వ్యయప్రయాసలు భరించాల్సివచ్చేది. సొంతగా తెలుగు యూనికోడ్ ఫాంట్లను తయారు చేయించుకోవడం, లేదా తెలుగు అక్షరాలను ఇమేజ్‌ల రూపంలోకి మార్చి వెబ్‌సైట్లలో పెట్టుకోవాల్సి వచ్చేది. యూనికోడ్ ఉపకరణాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత తెలుగు వెబ్‌సైట్ల రూపకల్పనే మారిపోయింది. 'ప్రజాశక్తి' దినపత్రిక వెబ్‌సైట్‌నే ఉదాహరణగా తీసుకుంటే- ఈ సైట్ ప్రారంభంలో తెలుగు ఇమేజ్‌ల రూపంలో వుండేది. ప్రస్తుతం యూనికోడ్‌లో దర్శనమిస్తోంది. ఇదేతరహాలో మరెన్నో సైట్లు యూనికోడ్‌లోకి రూపాంతరం చెందుతుండగా, కొత్తగా వచ్చేవన్నీ యూనికోడ్‌లోనే వస్తున్నాయి. ఇక వెబ్‌సైట్ల పేర్లు కూడా తెలుగులోనే వస్తే ఇక అదో అద్భుతమే.

ప్రాంతీయ భాషల్లో డొమైన్ పేర్లు

ఈ రోజున చైనాతో సహా అనేక దేశాలు ఇంగ్లీష్‌పైన ఆధారపడి లేవు. ఇంగ్లీష్ భాషలో ఏ విధమైన నైపుణ్యం అవసరం లేకుండానే వాళ్ళు కంప్యూటర్లను వాడుకుంటున్నారు. రైతులు, గృహిణులు, విద్యార్థులు.... వాళ్ళు వీళ్ళు అని లేకుండా చైనా పౌరులంతా తమ మాతృభాషలోనే కంప్యూటర్లను వాడుకుంటున్నారు. అదేవిధంగా కంప్యూటింగ్ ప్రయోజనాల్ని ఇంగ్లీషేతర భాషలకు చెందిన వారికి అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు సింగపూర్‌లోని Internationalized Domain Names (IDNs) లో పనిచేస్తున్న ఎస్.మణియం చెబుతున్నారు. డొమైన్ పేర్లను వివిధ ప్రాంతీయ భాషల అక్షరాల మాధ్యమంలోనే పూర్తిగా అమలు చేయడం, నిర్వహణ జరగాలి. డొమైన్ పేర్లు, ఇమెయిల్ ఐడీలు ప్రాంతీయ భాషల్లోనే

తెలుగు కోసం...

కంప్యూటర్లు, జాలంలో తెలుగు భాషను పెంపొందించడానికి కృషి చేస్తున్న ఇ-తెలుగు వారు బయటి ప్రపంచంలో (ప్రభుత్వ, ప్రైవేటు వ్యవహారాలలో)నూ తెలుగు వాడకం పెరగాలని ఆశిస్తూ 'తెలుగుబాట' కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగు వాడకంలోని ఆవశ్యకతను గుర్తు చేయడానికి, ప్రోత్సహించడానికి తెలుగు భాషా దినోత్సవం, వ్యావహారిక భాషా రూపశిల్పి గిడుగు రామ్మూర్తి జన్మదినం అయిన ఆగస్టు 29ని ఎంచుకున్నారు. దీని ప్రచారంలో భాగంగా "నేను వెళుతున్నాను! 'తెలుగుబాట', తెలుగుకై నడుద్దాం" అని ఒక లోగోను కూడా తయారు చేశారు. దాదాపు తెలుగు బ్లాగులన్నిటిలోనూ ఈ లోగో దర్శనం ఇచ్చింది. దీంతోపాటు 'మీరు తెలుగు కోసం తపించేవారైతే మాతో కలవండి... మాతో నడవండి!' అంటూ తెలుగు బాటలో పాల్గొనేవారి కోసం ఒక నమోదు పత్రాన్ని కూడా రూపొందించారు. దీని ద్వారా కార్యక్రమానికి ఎంతమంది వస్తున్నారో తెలుసుకోవడంతోపాటు పాల్గొనేవారందరికీ సమాచారాన్ని అందించడానికి మాత్రమే దీన్ని ఉపయోగిస్తామని వారి వెబ్‌సైట్‌లో వెల్లడించారు. అయితే ఈ సంఘంలో సభ్యులుగా చేరేవారు మాత్రం సంవత్సర చందా రూ.500లు చెల్లించాలి. తెలుగు భాషాదినోత్సవంనాడు ఉదయం 8.30గంటలకు తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేయడంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం పి.వి.జ్ఞానభూమి వరకు సాగింది. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' పాటతో ప్రారంభించారు. పివి ఘాట్‌లో జరిగిన కార్యక్రమంలో 'తెలుగు భాష ప్రతిజ్ఞ' చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొందరైనా మాతృభాష గురించి, భాషాభివృద్ధి గురించి ఆలోచించాలని, తమ పిల్లలు తెలుగులోనే మాట్లాడేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు. "ప్రాచీనతనూ సాధించాం - ఆధునికతనూ సాధిస్తాం/ జీతం కోసం పరభాష - జీవితం కోసం మన భాష/ పొరుగు భాషను గౌరవించు - ఇంటి భాషను కౌగలించు.../ మమ్మీ డాడీ వద్దయ్యా... అమ్మా నాన్న ముద్దయ్యా.../ టెంగ్లీష్ వద్దు... తెలుగే ముద్దు"....వంటి నినాదాలతో కార్యక్రమం జరిగిన ప్రాంగణం మారుమోగింది.



తెలుగు భాషా ప్రతిజ్ఞ

'తెలుగుబాట' కార్యక్రమంలో తాడేపల్లి రాసి, సభికులందరి చేయించిన తెలుగు భాషా ప్రతిజ్ఞ

నా మాతృభాష తెలుగు! నేను నా మాతృభాషను ప్రేమిస్తున్నాను. అందరు తెలుగు కవులను, కళాకారులను, రచయితలను నేను బేషరతుగా గౌరవిస్తాను. తెలుగులో వున్న అని మాండలికాలనూ, శైలులూ నాకు సమానమే!

తెలుగు గడ్డ మీద అన్ని రంగాలలోనూ తెలుగే వ్యవహారంలో వుండటానికి నేను అంగీకరిస్తున్నాను.

నేను నా సహోదర తెలుగువారితో ఎల్లప్పుడూ తెలుగులోనే మాట్లాడతాను. వారికి తెలుగులోనే లేఖలు రాస్తాను. తెలుగు రానివారు అది నేర్చుకోవడానికి నా ఇతోధిక సహకారాన్ని అందజేస్తాను. తెలుగు భాషకు, వారసత్వానికీ ఎక్కడా, ఏ సందర్భంలోనూ, ఎవరి వలనా అవమానం జరగకుండా అన్ని విధాలుగా జాగరూకత వహిస్తాను.

తెలుగు భాష గురించిన సరియైన పరిజ్ఞానాన్ని సంపాదించే నిమిత్తం ప్రేరణ ప్రోత్సాహాలు కలుగజేస్తాను. నా తెలుగు భాషా వారసత్వాన్ని భావితరాలకు యథాతథంగా అందించడానికి ఉద్దేశించిన ప్రతి కార్యకలాపానికీ నా మద్దతు ప్రకటిస్తాను.

రెండువేల సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, సాహిత్య సంప్రదాయమూ కలిగిన తెలుగు భాషా వారసత్వం నాకు చాలా గర్వకారణం! ఈ వారసత్వాన్ని సగర్వంగానూ, బహిరంగంగానూ ప్రకటించుకోవడం నా కర్తవ్యం! శాయశక్తులా దాన్ని నిలబెట్టడానికి కృషి చేయడం నా విద్యుక్తధర్మం!

'తెలుగుబాట'కు సమయమేదీ!

రాజధానిలో జరిగిన 'తెలుగుబాట' కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరవుతారని ఊహించారు. సుమారు వందమంది వరకు పాల్గొనడంతో వీరికి నిరాశే ఎదురైంది. తెలుగుబాటలో పాల్గొనేందుకు పూనె నుండి హైదరాబాద్ వచ్చిన లక్ష్మీ ఫణిబాబు అనే బ్లాగర్ తన బ్లాగ్‌లో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. "భాగ్యనగరంలో మన వారి 'భాషాభిమానం' చూసి చాలా బాధేసింది.దిక్కుమాలిన సినిమాకి మూడుగంటలు తగలేసే వీరు మాతృభాష కోసం గంట సమయం కేటాయించలేకపోయారు. 'వాకథాన్', 'మారథాన్' అనగానే ఎండైనా వానైనా తోసుకుంటూ వచ్చేస్తారు. ఎందుకంటే దానికి సెలబ్రిటీలు వస్తారు కాబట్టి. ప్రభుత్వం తెలుగు గురించి ఏమీ చేయడంలేదనేకంటే... మనమేం చేస్తున్నామని ఆలోచించడం ముఖ్యం" అంటూ "కార్యక్రమం ముగిసిన తర్వాత వచ్చిన వర్షం భాషాభిమానుల కన్నీళ్ళో, ఆనందభాష్పాలో మీరే నిర్ణయించండి" అంటూ తన బ్లాగ్‌లో వాపోయాడా పెద్దాయన. మరో బ్లాగర్– "ఎనభైలక్షల జనాభా వున్న హైదరాబాద్‌లో తెలుగు భాష కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పత్రికల్లో, టీవీల్లో, ఆన్‌లైన్లో ప్రకటనలిచ్చినా, కార్యక్రమంలో పాల్గొనడానికి సభ్యత్వ రుసుం లేదని ఫ్రీ..ఫ్రీ.. అని ఘోషించినా పట్టుమని వందమంది కూడా రాకపోవడం బాధేసింది. గంగిగోవు పాలు గరిటడైనా చాలు అన్నట్లుగా వచ్చిన వారు మాత్రం తమ భాషాభిమానాన్ని చాటుకున్నారు. కనీసం రాబోయే కార్యక్రమాలకైనా వస్తారేమో చూదాం" అనే ఆశాభావం తన బ్లాగ్‌లో వ్యక్తపరిచాడు.



వుండాలి. దీనిపై మణియం మాట్లాడుతూ– "ప్రాంతీయ భాషాల్లో డొమైన్ల పేర్లు దిశగా క్ష్మీణచీం 1998లో రంగంలోకి దిగింది. తొలుత మా పరిశోధనల్లో ముందుకు అంతర్జాలంలో వివిధ భాషల డొమైన్ల పేర్లు వుండాల్సిన ఆవశ్యకతను గుర్తించాం. అప్పటివరకూ అంతర్జాలంలో ఇంగ్లీష్‌లోనే డొమైన్ పేర్లు వుంటే సరిపోతుందనుకునేవారు. తర్వాత విశ్లేషిస్తే ప్రజల్లో 60శాతం మందికి ఇంగ్లీష్ భాష రాకపోవడంవల్ల వారంతా అంతర్జాలం వల్ల కలిగే ప్రయోజనాలకు దూరమవుతున్నారని తెలిసింది. చైనీస్, జపనీస్, కొరియన్ తదితర భాషలతో తొలి ప్రక్రియల్ని ప్రారంభించాం. ఆ తర్వాత దీనికి తమిళం కూడా చేర్చాం. 2000 సం॥లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో మా సేవలు ప్రారంభించాం. ప్రస్తుతం ఇంటర్నెట్ టెక్నాలజీలు, ప్రమాణాలతో ఇబ్బందుల్లేకుండా సాంకేతిక విధానాలకు కట్టుబడివుంటూనే, ఇంటర్నెట్‌లో భాషాపరమైన అవరోధాలు తొలగించి ఇంగ్లీషేతర అంతర్జాలం వినియోగదార్లకు సహకరించే పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాం. ప్రాంతీయ భాషల్లో డొమైన్ పేర్లలో రెండు రకాలున్నాయి. డాట్ కామ్, డాట్ ఆర్గ్ వంటివి ఒకరకంగా కాగా, డాట్ ఇన్ వంటి దేశాన్ని సూచించే డొమైన్లు మరో రకం. ప్రాంతీయ భాషల్లో దేశాన్ని సూచించే డొమైన్లు కావాలంటే సంబంధిత ప్రభుత్వాలు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. ఇప్పటివరకు అంతర్జాతీయంగా 12 భాషలకు ఆమోదం లభించింది. వీటిలో చైనా, జపాన్ భాషలు కూడా వున్నాయి. ప్రాంతీయ భాషల్లో దేశాన్ని సూచించే ఉన్నతస్థాయి డొమైన్ల కోసం భారతప్రభుత్వం కూడా దరఖాస్తు చేసినట్లు వార్తలొచ్చాయి. అందువల్ల 2011కల్లా మనం కూడా మన భాషల్లో డొమైన్ పేర్లు చూడగలుగుతాం' అని మణియం చెబుతున్నారు. అంటే ప్రతి వెబ్‌సైట్ యుఆర్‌ఎల్ ఇక తెలుగులోనే టైప్ చేసుకోవాలన్న మాట.

తెలుగు భాష వ్యాప్తి ఇటు అధికార అనధికార రాతకోతల్లోనూ, అటు సాంకేతికంగా మరింత అభివృద్ధి దిశగానూ పయనించాలని, ఇతర ఏ ప్రాంతీయ భాష కన్నా కూడా తెలుగు వృద్ధినొందాలని కోరుకుందాం. తెలుగు భాష ప్రాముఖ్యతను చాటి చెప్పే దిశగా జరిగే ఏ ప్రయత్నమైనా అభినందనీయమే. అదే సమయంలో భాషాభిమానుల మనసు నొచ్చుకొనే చర్యలకు తావులేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా వుంది. తెలుగును కాపాడుకోవాలంటే 'నిరంతరం తెలుగు అక్షరాలు వెలుగుతుండాలి, తెలుగు పదాలు పల్లవిస్తుండాలి, తెలుగు శబ్దాలు ప్రతి గుండెలో ప్రతిధ్వనిస్తుండాలి.'

జై తెలుగుభారతి!

★

వికాసం

"అమ్మా...నేనే చొంతంగా చానం చేత్తా..."

"ఒద్దు కన్నా...నువ్వింకా చిన్ని పిల్లాడివి. సబ్బు కంట్లో వేసుకుంటావ్. తర్వాత ఏడుస్తావ్. నే చేయిస్తాగా..."

"ఊహూ...నేనే చొంతంగా..."

" నువ్వు చేస్తే... ఎక్కడి మట్టి అక్కడే వుంటుంది. ఒద్దురా"

"ఊహూ...నేనే"

"అబ్బా... వీడితో వేగలేక చస్తున్నాను. నిండా మూడేళ్లు లేవు. అన్ని పనులు చేసుకుంటానంటాడు"

***

"టింకూ ఆగరా! తల దువ్వనివ్వరా..."

"నేనే దువ్వుకుంటా. నాకొచ్చు. నేనే దువ్వుకుంటా..."

"ఆ... అప్పుడైతేగానీ అంతా నిన్నే చూడరు. నేను నీటుగా దువ్వుతా. రారా.."

"ఆ...అన్నయ్యనైతే ఒప్పకుంటావుగా. నేనెందుకు దువ్వుకోకూడదు?"

"వాడు పెద్దవాడు. వచ్చు. నీకు రాదు కన్నా... స్కూల్లో అంతా నిన్ను చూసి నవ్వుతారు"

"ఆ...అన్నీ అబద్ధాలే. నా ఫ్రెండ్ బంకూగాడు లేడు. వాడు సొంతంగా దువ్వుకుంటాడు తెల్సా"

చిన్నారులు... చిన్ని పనులు...

ఇదిగో ఇలాంటి చిన్ని చిన్న సంఘటనలు ప్రతి ఇంట్లోనూ జరిగేవే. కాకపోతే వాటిని పెద్దగా పట్టించుకోమంతే. చిన్నారులు పరిశీలన పెరిగిన దగ్గర నుంచి స్నానం చేయడం, తల దువ్వుకోవడం, బట్టలు వేసుకోవడం, అన్నం తినడం, టిఫిన్ తినడం వంటివి సొంతంగా చేయడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఎక్కువసార్లు పెద్దలు ఇలాగే వారిస్తుంటారు. 'నీకు రాదు. సరిగా చేసుకోలేవు. బాగుండదు. పాడైపోతుంది' వంటి వంకలు కూడా చెప్పేస్తుంటారు. బలవంతాన వారిని పట్టుకొచ్చి ఆ పనులన్నీ వీరే చేసేస్తుంటారు. పసివాళ్లన్న కారణంగా వారిని తక్కువ అంచనా వేస్తుంటారు. ఆ ఒక్క కారణంతోనే ప్రతి ఒక్క పనిలోనూ సాయం చేస్తుంటారు. కానీ దీని వల్ల నష్టం కూడా వుందని గ్రహించరు.

సొంతంగా చేయనివ్వాలి

చిన్నారులు తమ చుట్టూ వున్న మనుషులను, వాతావరణాన్ని బాగా పరిశీలిస్తారు. పెద్దలు చేసినట్టే తామూ చేయాలని చూస్తారు. ఈ ఉత్సాహమే తమ పనులు తాము చేసుకునేందుకు ప్రోత్సాహంగా తయారౌతుంది. దీని వల్ల వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ క్రమంలో ఏదైనా పొరపాటు జరిగినా వివరించి చెప్పాలేగానీ...విమర్శించకూడదు. పెద్ద పిల్లలతో, తోటివారితో పోల్చి చిన్నబుచ్చకూడదు. దీనివల్ల వారిలో ఆత్మన్యూనతాభావం ఏర్పడుతుంది. వారి లేత మనసులు నొచ్చుకుంటాయి. పైగా ఇలా అడ్డుపడి ప్రతిదీ ఎదురు చేయడంవల్ల పిల్లలు పెద్దయ్యాక కూడా ఇతరుల మీదే ఆధారపడే ప్రమాదం వుంది (మన ఇళ్లల్లోనే కొంత మందిని చూస్తుంటాంకదా).

చిన్నారులు ఆటలద్వారా చాలా నేర్చుకుంటారు. ఒక్కోసారి కొందరు పిల్లలు బొమ్మలను విరగ్గొట్టినా...వాటిని తిరిగి అతకించడమెలాగో నేర్చుకుంటారు. అలా చేశాం కాబట్టి పాడైపోయింది. విరిగిపోయింది. జాగ్రత్తగా వుండాలి అనుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ ప్రయత్నాల్లోనే వారి ఆలోచనలు పదునెక్కుతాయి కూడా. ఈలోపునే పెద్దలు దాడిచేసి పిల్లలను కోప్పడి వారు భయపడిపోయేలా చేయకూడదు. వారంతట వారు ఆలోచించే అవకాశం ఇవ్వాలి.

ఇంకొందరు తల్లిదండ్రులైతే చిన్నారులను నీడలాగా వెంటాడతారు. వారు కాలు కదిపినా, చెయ్యి కదిల్చినా ఏదో ఒకటి చెప్తుంటారు. ప్రతి దాంట్లోనూ తల దూర్చేసి అడక్కుండానే సలహాలు కుమ్మరించేస్తారు. అలా కాకుండా చిన్న చిన్న పనులను వారినే చేసుకోనివ్వాలి. ఆ మాత్రం స్వేచ్ఛ వారికివ్వాలి. అవసరమైనప్పుడు మాత్రమే వారికి సలహాలిస్తుండాలి.

చిన్నతనంలోనే చిన్న చిన్న పనులు చేసుకోనివ్వడం వల్ల వారి ఇష్టాఇష్టాలు వ్యక్తమౌతుంటాయి. సొంతంగా నిర్ణయాలు తీసుకునే అలవాటు పెరుగుతుంది. పసితనంలోనే సొంత భావాలను బయటపెట్టే అవకాశం లభిస్తుంది. దీనివల్ల ప్లిలలు స్వయం వ్యక్తిత్వంగలవారిగా తయారౌతారు.

అందుకే చిన్నప్పటినుంచే పిల్లలను స్వతంత్ర భావాలుగల వారిగా ఎదగనివ్వాలి. వారి చిన్ని బుర్రకు పదును పెట్టి ... చిన్ని చేతులతో చిన్ని పనులు చేసుకోనివ్వాలి. వారి బుల్లి జేబురుమాలను వారినే ఉతుక్కోనిద్దాం. వారి చెంబు స్నానం వారినే చేయనిద్దాం. వారి చొక్కా గుండీలు వారినే పెట్టుకోనిద్దాం. చిట్టి చేతులతో వారి తలను వారినే దువ్వుకోనిద్దాం. చెంచాతో సొంతంగా అన్నం తిననిద్దాం. అవసరమైతే ...వాటిని చక్కగా చేయడానికి సూచనలిద్దాం. ఏమంటారు?!

-కె.చరిత

కథ

అమ్మ చచ్చిపోతే...

-వై.కుసుమకుమారి

"మా అమ్మకు పక్షవాతం వచ్చింది. పెద్దాసుపత్రిలోనే కొన్నాళ్లు ఉంచి ట్రీట్‌మెంట్ చేయించాను. అయినా కాళ్లుచేతులు రాలేదు. పెద్దవయస్సు కనుక మందులు సక్రమంగా వాడితే కొన్నాళ్లకు వస్తాయని డాక్టర్ చెప్పాడు. మంచంమీద అన్నీ అవుతున్నాయి. నాభార్య చేస్తోంది. ఈరోజుల్లో కోడళ్లు ఎవరు చేయరు. నా లక్. ఆమె చేస్తోంది" చెప్పాడు దివాకర్.

వింటున్న ఫ్రెండు అదోలా చూశాడు.

"ఏదైనా ఈరోజుల్లో ఇలాంటి పేషెంట్లతో డబ్బు ఖర్చు తప్పితే గుణం కన్పించదు. ఇంటిల్లిపాదికి టెన్షన్. చేసేవారికి ఇబ్బంది. సరేరా... నేనుంటాను" చెప్పి కారెక్కాడు రాజేంద్ర.

చూస్తుండగానే కారు దూసుకుపోయింది.

దివాకర్‌కు ఆశ్చర్యమనిపించింది. రాజేంద్ర ఇలా ఎన్నడూ చేయలేదు. నీవెక్కడ డ్రాప్ చేయమంటే అక్కడ చేస్తానని చెప్పి అక్కడ దించేసేవాడు. ఆమధ్యలో పెద్ద హోటల్‌కు తీసుకుపోయి అక్కడ తలా నిబ్బు తాగేసి కొత్తపేర్ల వంటకాలు గతికేక గాని వదిలేవాడు కాడు. సరే ఏమయ్యిందో ఏమో అని రోడ్డు పక్కనే నడవసాగాడు. పక్కనే మరో కారు ఆగింది.

"ఏయ్ దివాకర్ ఇలారా! నీతో పర్సనల్‌గా మాట్లాడాలి. పదా! ఏదైనా హోటల్‌కు పోదాం" కారు డోర్ తెరిచాడు.

దివాకర్ కారెక్కాడు. "నీలాంటివాడు ఇలా రోడ్లమీద నడవడం మోటార్‌బైక్ మీద కనపడడం నాకు నచ్చదు. నీవు ఏదో గిరి గీసుకుని జర్నలిజం చేసావు. ఇప్పుడు జర్నలిజం కమర్షియల్ అయిపోయింది. ఏదో పేపర్‌లోకి వెళ్లిపో! నీలాంటి రాతగాడిని పిలిచి ఇస్తారు" అని కారు స్పీడు పెంచేసి సన్నగా నవ్వాడు .

"ఏమిటి ప్రసాద్, విషయం చెప్పు. ఏదో మాట్లాడాలన్నావు."

"నువ్వు కాలమ్ము రాస్తున్నావు కదా! అవినీతిపై నీలా రాసేవాడు పుట్టడు. నేనో కుంభకోణం గురించి చెబుతాను. రాస్తావా?"

ఈసారి దివాకర్ సన్నగా నవ్వాడు. తాను టవున్ రిపోర్టింగ్ చేసి అవినీతిపై రాజకీయ నాయకుల దగుల్బాజీ చేష్టలపై రాసిన రాతలతో జిల్లాలో ఒక కుదుపు కుదిపాక ఇలా అయితే యాడ్సు రావని, ఆ పత్రిక వాళ్లే తొలగించేశారు. అప్పట్నించి ఏవో కథలు, రాజకీయ వ్యాసాలు రాసుకుంటున్నాడు. లోకల్ అవినీతిని కాలమ్ముగా రాయమంటున్న ప్రసాద్ పీజీ చేసినవాడే. అతడి మేక మెదడు నాలెడ్జికి ఏమనుకోవాలో అని నవ్వుకున్నాడు.

ఇద్దరు బార్ అండ్ రెస్టారెంటులో ఒక మూలన కూర్చున్నారు.

"ఏం తీసుకుంటావు? ఆర్డర్‌చెయ్"

"తాగడం మానేశాను. నాకు పడడంలేదు. తల పట్టేస్తుంది. నీకోసం ఏదైనా తిందాం. నీవే ఆర్డర్ చెయ్. కావాలంటే నువ్వు తాగు. నాకు అభ్యంతరం లేదు. చెప్పాలనుకున్నది చెప్పు"

"ఒకే తాగనంటే బలవంతం చేయకూడదు. ఇక నీకో అవినీతి కథ చెబుతాను. ఇప్పుడే నీఫ్రెండు రాజేంద్ర నిన్ను కలిశాడు కదా! వాడు ఈమధ్య ఎమ్ఎల్ఏతో కలిసి పెద్ద మొత్తం విత్‌డ్రా చేసాడు. 12 లక్షలు అంటే మాటలా?"

"కాంట్రాక్టర్ కదా. ఏదో రోడ్డుపనిలో చేసిఉంటాడు. ఇందులో కుంభకోణాలేముంటాయి? ఏదో శాతం మిగులుతుంది"

అంతలోనే గ్లాసులో లార్జ్‌పెగ్ విస్కీ వచ్చింది. సోడా కలుపుకుని తాగుతూ "దివాకర్! నే చెప్పేవరకు మధ్యలో తగలకు. 9 మాసాలక్రితం జిల్లాపరిషత్ నిధులతో నదీతీర ప్రాంతాలకు రోడ్డువేశారు. మూడుదశల్లో పని పూర్తయింది. చివరికి నాసిరకం సిమెంటు రోడ్డువేశారు. ఇప్పుడు వరదలలో ఆరోడ్డు అక్కడక్కడ గుంతలు పడిపోయింది. దాన్నే మార్కెట్ కమిటి నిధులతో పాచ్ వర్కుచేశారు. కొత్తగా వేసినట్టు చూపించి 12 లక్షలు విత్‌డ్రా చేసుకున్నారు. ఇది కథ. విషయం చెప్పాను. ఇక డొంక కదిలించు"

"ఇందులో కొత్తేం ఉంది. ప్రతిరోడ్డు వెనుక రెండుబిల్లులకథ ఉండనే ఉంటుంది. భారీ కుంభకోణమే కాదు. సరే, నీవు రాజేంద్రతో కలసి కాంట్రాక్టర్‌గా పనులు చేసేవాడివి. ఎప్పుడు విడిపోయారు?"

"ఇదిగో ఈ డమ్మీ బిల్లుతోనే విడిపోయాం"

"నీవు చెప్పినది పాత ఎత్తుబడిలో కొత్తగా జరిగిందే అయినా ఎటెమ్టు చేస్తాను. ఏదో ఒక పేపర్‌లో తెస్తాను."

"నాముందే ఆ రాజేంద్రను అడుగు. వాడేం చెబుతాడో తెలుసుకుందాం అనిపిస్తోంది. మీమాటలు లౌడ్‌లో పెట్టు"

సెల్ తీసి రాజేంద్రకు రింగ్ చేసాడు.

ఎత్తలేదు.మరోసారి ప్రయత్నించాడు. మూడోసారి తప్పదన్నట్టు "చెప్పురా దివాకర్ నేనోపనిలో ఉన్నాను. అందుకే రెండుసార్లు ఫోన్ లిఫ్టుచేయలేదు."

"ఈమధ్య మార్కెట్ కమిటీ నిధులతో వేసిన రోడ్డునే వేసినట్టు చూపించి 12లక్షలు విత్‌డ్రా చేశావట"

"అనుకున్నా! నీవు ఒకప్పుడు దివాకర్‌వికావు. అప్పుడు నీవు నీతి నిజాయితీగా ఉండేవాడివి. ఇప్పుడు ఏదోవంకతో గుంజాలని చూస్తున్నావు. నన్ను అడిగినట్టు ఎమ్మెల్యేని అడుగు చూద్దాం. మీ విలేఖర్లు ఇంతకుముందేవచ్చి తీసుకెళ్లారు. ఫ్రెండునని కూడా చూడకుండా బ్లాక్‌మెయిల్ చేస్తున్నావు. ఇందాక నీతల్లికి పక్షవాతం అని నీభార్య సేవలు చేస్తోందని చెబుతున్నప్పుడే నీవు చాలా ఎక్కువ డిమాండులో ఉన్నావని వెళ్లిపోయాను" చిరుకోపంతో అనాల్సినవి గుక్కతిప్పుకోకుండా అనేశాడు.

ములుకుల్లాంటి మాటలు లౌడ్‌లోంచి వెలువడ్డాయి. ప్రసాద్ విని గ్లాసులో మిగిలినది ఎత్తిపోసేసుకున్నాడు. దివాకర్ సెల్ ఆపేసాడు.

"ఆరాజేంద్రగాడిని నీవేమైనా డబ్బు అడిగావా? ఈబిల్లు విత్‌డ్రా గురించి నీకు ముందే తెలుసా?" ప్రసాద్ అడిగాడు.

ఆమాటలకు దివాకర్ మరింత అయోమయంలో పడ్డాడు. లేచి నిలబడ్డాడు. "ప్రసాద్ నాఫ్రెండే నన్ను అపార్థం చేసుకున్నాడని బాధపడుతున్నాను. నేను వాడు బాల్యస్నేహితులం. నాగురించి అంతా తెలిసి తప్పుగా అర్థంచేసుకున్నాడు. నీవు కూడా అదేరూట్‌లో ఉన్నావు. అంటే ఇప్పుడు జర్నలిజం జనాల్లో ఎలా తయారయ్యిందో అర్థమయ్యింది. గుడ్‌బై" చెప్పి అక్కణ్నించి బయటికి వచ్చేశాడు.

ఆటో ఎక్కి ఇంటికి చేరాడు.

మనసంతా గందరగోళంగా ఉంది.

జర్నలిజాన్ని అడ్డుపెట్టుకుని ఎవరెవరో ఎంతో సంపాదించుకున్నారు. పాతికేళ్ల జర్నలిజంలో పాతపెంకుటిల్లుకే పరిమితమయ్యాడు. తన వ్యక్తిత్వాన్ని క్షణాల్లో అనుమానిస్తున్నారంటే జర్నలిజంలో లోపాలకు తానూ జవాబుదారి అయ్యానని బాధపడ్డాడు.

✿✿✿

దివాకర్‌కు జీవనాధారం ఏవో పత్రికల్లో కాలమ్స్ రాయడం వారు ఎంతిస్తే అంత పుచ్చుకోవడం. ఇవ్వనివారికి ఒక సలామ్ కొట్టడం. కథలు, నవలలు రాసేవారు తగ్గిపోయారు. ఇప్పుడు రాస్తే వేసేవారున్నారు. ఇలా సాహిత్యం, జర్నలిజం ఆదాయాలతో ఇంటిని ఈడ్చుకుపోవడం.అతడికి వ్యాపారాలున్నా వాటిని ఈరెండు వృత్తుల కారణంగా వది లేసుకున్నాడు. ప్రతినెలా టైట్‌పొజిషన్ ఏదోకాలం గడిచి పోతోంది.

తల్లితండ్రిని చూసేది దివాకరే. మిగిలిన కొడుకులకు కూతుళ్లకు సంబంధంలేదు. ఎవరు చెప్పినా వారు వినరు. పక్షవాతంతో బాధపడే తల్లికి మందులు మాకులకు నెలనెలా వేలలో ఖర్చులే. దాంతో మరింత టైట్‌పొజిషన్. ఏదో ఒకస్థలం అమ్ముకుందామంటే కొంతటైమ్ పడుతుంది. ఈలోగా పాతికవేల అప్పుకోసం దళారితో కలిసి ఒకటీచర్ ఇంటికి వెళ్లాడు.

అమ్మ ఏక్షణమైనా చనిపోతే ఇంట్లో డబ్బుండాలి. ఎక్కడా పైసా అప్పు ముట్టదు.అయ్యో ఈసమాజాన్ని ఉద్ధరిద్దామని అవినీతిని ఎండగట్టినందుకు సమాజం నన్ను ఇలా గుర్తించిందా నాలో నిజాయితీ లేదా? అప్పు ఇస్తే ఇవ్వకపోతానా?అని పలు మార్లు దివాకర్ ప్రశ్నించుకున్నాడు.

పర్సు ఖాళీ అయినపుడు గుర్తుకువచ్చేది తల్లి. మళ్లీ పర్సులోకి డబ్బు చేరేవరకు అమ్మ మంచంవైపు ఆత్రంగా చూడడమే.అమ్మ ఏమాత్రం కదిలితే హమ్మయ్య అనుకోవడం. డబ్బు లేనప్పుడు అమ్మ చనిపోతే శవాన్ని ఇంట్లోపెట్టుకుని అప్పుకోసం ఎవరివద్దకుపోవాలి ఎవరు ఇవ్వరే.బాల్యస్నేహితులు సయితం నమ్మడంలేదు.ఆస్తులు న్నవాడినే. వడ్డీలకు ఇచ్చినవారు తల అడ్డంగా తిప్పేస్తున్నారు. పోనీ, ఊళ్లో ఎవరికైనా బాకీ పడ్డానా అంటే లేదు. ఎవరి సొమ్ము తిన్న దాఖలాలులేవే. నాకిష్టమైన జర్నలిజం నన్ను ఇలా సమాజంలో తీర్చిదిద్దింది. నన్నో నిప్పును చేసింది. నిప్పును ఎవరు నమ్ముతారు' అని ఎప్పటికప్పుడే ఆలోచిస్తూ దిగాలుపడిపోతుండేవాడు.

అతడో రిటైర్డు టీచర్ వడ్డీలకు ఇచ్చుకుంటూ పెన్షన్‌తో గడుపుకొస్తున్నాడు."పాతికవేలు తీసుకువెళ్లేటపుడు ఉన్న సరదా తిరిగి ఇచ్చేటపుడు ఉండాలి అని చెబుతూ ఏమేవ్ మూడు టీలు చేసి తీస్కురా!"అని లోపలగదిలో దుస్తులు వేసుకుంటూ వరండాలో కూర్చున్న దివాకర్‌తో అన్నాడు.

"నాకు మూడెనెలలు గడువు చాలు. నేనే తెచ్చి ఇచ్చేస్తాను" దివాకర్ బదులిస్తుండగానే ఆ మాజీ టీచర్ వచ్చాడు.

దివాకర్‌ను చూడగానే షాక్ అయ్యాడు. "మీరా విలేఖరి గారూ!మాటీచర్లల్లో ఒకరు విద్యార్థినిని ఏదో అన్నాడని.... కథలు కథలుగా రాసేసి కోర్టుబోనులో నిలిపారు మీ పత్రికలోళ్లు. ఆ దుస్సంఘటన మాస్కూలులో జరిగింది. నేను రాము మాస్టార్ని."

దివాకర్ అదోలాచూసి దళారితో "మాస్టారు నాకుతెలుసు. మాస్టారు అని చెబితే ఎవరో అనుకున్నా!" అని నవ్వాడు.

"విలేకరి బాబు తల్లిప్రమాణంచేసి చెబుతున్నాను. ఆమధ్య నా రిటైర్‌మెంట్ డబ్బుని వడ్డీలకు తిప్పేటోడిని. ఈమధ్య నాకు, నాభార్యకు, నాకోడలికి ఒకేసారి బైపాస్ సర్జరీలు అయిపోయి మొత్తం డబ్బు గుల్లయిపోయింది. ఇదిగో ఇప్పుడు మధ్యాహ్నం వంటకు బియ్యంగింజలు లేవంటే అరువు తీసుకురావడాని వెడుతున్నాను. ఈవిషయం చెప్పాలని ఈదళారికి పిలిస్తే మీరు వచ్చారు" అని నెత్తిమీద చేతిని బోర్లించుకుని ప్రమాణం చేసాడు.

దివాకర్ బిక్కముఖం వేసాడు. "సరే మాస్టారు. అబద్ధం అతికినట్టు చెప్పలేకపోయారు. ఒకేసారి ముగ్గురికి బైపాస్‌లా?"అని నవ్వేసి మెట్లుదిగేసాడు. తర్వాత దళారితో ఆమాస్టారు "విలేఖర్లకు అప్పు ఇవ్వడమా?ఇచ్చిన అసలు చూస్తానా? అలాంటోళ్లను ఎప్పుడు తీసుకు రామాకు" అని చెప్పాడంట. ఆమాటలు దివాకర్‌కి తెలిసాక బాధపడ్డాడు. అక్కణ్నించి భయపడిపోయాడు.

అమ్మ ఏక్షణమైనా చనిపోతే ఇంట్లో డబ్బుండాలి. ఎక్కడా పైసా అప్పు ముట్టదు. అయ్యో ఈసమాజాన్ని ఉద్ధరిద్దామని అవినీతిని ఎండగట్టినందుకు సమాజం నన్ను ఇలా గుర్తించిందా నాలో నిజాయితీ లేదా? అప్పు ఇస్తే ఇవ్వకపోతానా?అని పలుమార్లు దివాకర్ ప్రశ్నించుకున్నాడు.

పర్సు ఖాళీ అయినపుడు గుర్తుకువచ్చేది తల్లి. మళ్లీ పర్సులోకి డబ్బు చేరేవరకు అమ్మ మంచంవైపు ఆత్రంగా చూడడమే. అమ్మ ఏమాత్రం కదిలితే హమ్మయ్య అనుకోవడం. డబ్బు లేనప్పుడు అమ్మ చనిపోతే శవాన్ని ఇంట్లోపెట్టుకుని అప్పుకోసం ఎవరివద్దకు పోవాలి ఎవరు ఇవ్వరే. బాల్యస్నేహితులు సైతం నమ్మడంలేదు. ఆస్తులున్నవాడినే. వడ్డీలకు ఇచ్చినవారు తల అడ్డంగా తిప్పేస్తున్నారు. పోనీ, ఊళ్లో ఎవరికైనా బాకీ పడ్డానా అంటే లేదు. ఎవరి సొమ్ము తిన్న దాఖలాలులేవే. నాకిష్టమైన జర్నలిజం నన్ను ఇలా సమాజంలో తీర్చిదిద్దింది. నన్నో నిప్పును చేసింది. నిప్పును ఎవరు నమ్ముతారు' అని ఎప్పటికప్పుడే ఆలోచిస్తూ దిగాలుపడిపోతుండేవాడు.

"బాలసాహిత్యంపై నవలలు వేసవిసెలవుల్లో బాగాపోతాయి రాయండి" అని ఒక పబ్లిషర్ ఫోన్‌చేస్తే రాత్రిపగలు లెక్కచేయకుండా రాసి పారితోషికం తీసుకుని ఇచ్చేసాడు. పర్సు నిండుగా నోట్లు ఉన్నాయి. అమ్మ మంచం వద్ద కూర్చున్నాడు. అమ్మ ఏదో చెప్పాలనుకుంటోంది. అర్థం కాని యాసలో పెదాలు కదుపుతోంది.

"అమ్మా నువ్వంటే ప్రాణం. నీకే కష్టం రాకుండా చివరివరకు బాగా చూసాను. పక్షపాతం పోవాలని ఎన్ని వేలరూపాయల మందులో కొని తినిపించాను. కానీ, నీకు వీసమెత్తు మేలు జరగలేదు. మన దురదృష్టం" చెబుతుండగానే అమ్మ నిద్రలోకి జారుకుంది. గతనెలలో డాక్టర్ చెప్పిన మాటలు దివాకర్‌కు గుర్తుకు వచ్చాయి. ఈమె ఇక రోజులే.రెండున్నర ఏళ్లు బాగానే బతికింది.

దివాకర్ భార్య వచ్చి "ఏమిటలా దిగాలుగా ఉన్నారు. ఇప్పుడే అత్తయ్యకు ఆపిల్‌ముక్కలు ఇచ్చాను. తిన్నారామె."

"అమ్మ తినకపోతే బాధపడేవాడిని. ఇప్పుడు నాపర్సులో డబ్బు ఉంది. అమ్మ చచ్చిపోతే బావుణ్ను. ఈడబ్బు అయిపోయాక అమ్మ చనిపోతే డబ్బుకు వెదకాలి.అందుకే అమ్మ చచ్చిపోవాలని కోరుకుంటున్నాను. అందులో పాపముందో? పుణ్యముందో?" చెప్పి కళ్లలో నీళ్లు తిప్పుకున్నాడు. భార్య కళ్లు చెమర్చాయి. ★

మానవతా పారిజాత పరిమళాలు

అంతరంగ పరిమళం
(ఆహ్వానం పత్రిక సంపాదకీయాలు)
రచన : ఎస్.ఎస్.లక్ష్మి
పేజీలు : 150, వెల: 100-/
ప్రతులకు : ఎస్.ఎస్.లక్ష్మి
54-20-3/21, ఇంనె. 72
గురునానక్ నగర్, సుబ్బారావు కాలనీ,
విజయవాడ - 10
మరియు
నవోదయాబుక్‌హౌస్ అన్ని షాపులు

పత్రికా రంగంలో గతంలో ఎందరో సంపాదకులు తమ తమ సంపాదకీయాలను ఒక గ్రంథంగా ప్రచురించి పాఠకులకు అందించారు. పొత్తూరివారు, ఎ.బి.కె.ప్రసాద్, అశోక్ లాంటివారి సంపాదకీయాలు చరిత్రకు సాక్షిగా నిలుస్తాయి. పాఠకులల్లో సృజన కలిగిస్తాయి. రచయిత్రి లక్ష్మి ఈ సంపాదకీయాలను (ఆహ్వానం పత్రికలోనివి) చిరంజీవి రాజాకి అంకితం చేశారు.

"రసాగ్ని రేఖలు" అంటూ మునిపల్లెరాజు గారు రాసిన ముందుమాట చాలా విలువైనది. తెలుగు సాహిత్య స్రష్టల్ని నాలుగు పేజీల్లో నూరు సంవత్సరాల చరిత్రను కళ్లముందు ఉంచారు. వివిధ సందర్భాల్లో రాసిన 45 సంపాదకీయాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. అభినవ గిరీశాలు, జీవితం, ఏ విలువలకీ ప్రస్థానం?, జనవరి, సౌందర్య సృష్టి, విద్య, కళ, అంతరంగ జ్వలనం, వ్యక్తి, స్త్రీ పురుష సంబంధాలు, చదువు, రచన-రచయిత, సాహిత్యం సమాజాన్ని మారుస్తుందా? మానవ సంబంధాలు, జ్ఞానం, కథ, వ్యక్తి, సంపాదకీయాలు.. మనల్ని ఆలోచింపచేస్తాయి. మునిపల్లె రాజుగారు అన్నట్లుగానే లక్ష్మి గారి సంపాదకీయాల "మోటివ్ స్ప్రింగ్స్" సమస్తమూ సత్సంప్రదాయ మానవతా పారిజాత పరిమళాలు. అందులో రసస్ఫూర్తి, సంజీవ్‌దేవ్‌గారిని, ఎస్.వి. భుజంగరామశర్మగారిని గుర్తుచేస్తుందనడంలో ఆశ్చర్యం, అతిశయోక్తి లేదు.

- ప్రసన్న కుమారి

సుధామధుర గీతాలు

మనసు పావన గంగ
రచన : సుధామ
పేజీలు : 95,
వెల : 75/-,
ప్రతులకు : విశాలాంధ్ర, నవయుగ, పాలపిట్ట బుక్ హౌస్‌లు, ప్రముఖ పుస్తకశాలలు.
రచయిత, జి -12, సుధా టవర్స్, పద్మావతి అపార్ట్‌మెంట్స్, మలక్‌పేట, హైదరాబాద్ - 500036.

ఈ పుస్తకాన్ని కవి తన జీవన స్నేహచరి ఉషారాణికి అంకితం చేశారు. 'సుధామధుర గీతాలు' అంటూ ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు, ఓక్‌లిస్ట్ డాక్టర్ ఎమ్.చిత్తరంజన్ ముందుమాట రాశారు. జ్ఞానయోగ్యమైంది కవిత అయితే గానయోగ్యమైంది గేయం. గేయకవికి సంగీత పరిజ్ఞానం ఉండి, స్వరరవళులకు, రాగాలకు, అవగాహన ఉండి, చక్కటి భావ సౌరభంతో సారస్వత రచన చేస్తే అద్భుతమైన పాటలు, గేయాలు, గీతాలు.. సృష్టించవచ్చు. 40 పాటలతో సుధామ (అల్లంరాజు వెంకటరావు) ఈ గేయ సంపుటి ప్రచురించారు. భావకవిత్వోద్యమపు మొదటిరోజుల్లో, పాత ఛందస్సులకు స్వస్తి చెప్పి, గేయరచనకు పూనుకుని గేయాలకు సాహిత్య గౌరవం సంపాదించిన ప్రముఖులందరిలాగే కృష్ణశాస్త్రి కూడా తన గేయాలకు మాత్ర ఛందస్సునే ప్రాతిపదికగా చేశాడు. తెలుగు పాటలు, భావగీతాలు, జానపద గీతాలు, లలిత సంగీతం 'ఆకాశవాణి' కేంద్రాల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయి. బాలాంత్రపు రజనీకాంతరావు, ఓలేటి వెంకటేశ్వర్లు, కృష్ణమాచార్యులు, శ్రీరంగం గోపాలరత్నం, బాలమురళీ, మల్లిక్ లాంటివారు ఆకాశవాణి (విజయవాడ) ద్వారా సంగీత సాహిత్య సమలంకృతే.. లా రాగ గంధర్వగానంతో శ్రోతల్ని రసగంగ ప్రవాహంలో ఓలలాడించారు. ఈ సంపుటికి పెట్టిన "మనసు పావనగంగ" పేరిట పల్లవితో ఇందులో రెండుపాటలున్నాయి. పల్లవి ఒకటే కానీ చరణాలు వేరు.. ఒక పాట హైదరాబాద్‌లో కృష్ణరంగం సంగీతం సమకూర్చింది. మరొకటి విజయవాడ కేంద్రంలో శ్రీమల్లాది సూరిబాబు సంగీతం సమకూర్చింది. పాటకు పల్లవి ఎంతో ప్రాణం. ఈ సంపుటిలోని అన్ని పాటలు.. ప్రజోపకరంగానూ, ఏదో ఒక సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని రచించినవే.. సుధామ.. ఆకాశవాణి కళాకారునిగా, కవిగా, గేయకర్తగా అనేక గీతాలు రాశారు. ప్రముఖ సంగీత దర్శకుల చేత స్వరపరచబడిన గీతాలు కె.బి.కె. మోహనరాజు, కె.ఎస్.ఆర్.మూర్తి, తిరుపతి త్యాగరాజు, కనకదుర్గ, సురేఖామూర్తి, రామాచారి, మల్లిక్, చిత్తరంజన్, మల్లాది సూరిబాబు, ఘంటసాల విజయ్‌కుమార్ లాంటి వారు స్వరాలు కూర్చి, సుధామ సాహిత్యానికి వన్నె - వాసి తెచ్చిపెట్టారు. భాష, భావం రెంటిపై పట్టు కలిగిన గేయాల్లో "రాగం తీస్తే సంగతి వేస్తే గాత్రం ప్రవహిస్తుంది (పేజీ52) "విరితోటల ఆవిరులను... పురికొల్పిన భ్రమరమా..." (పేజీ 48) ఎల్లలెరుగని వాళ్లము. కల్లలెరుగని వాళ్లము, బాలలం మేమెక్కుటే.. లోకమూ మాకొక్కటే (పేజీ 31) ఇది 1979 అంతర్జాతీయ బాలల సంవత్సర గీతం. పెద్ద బాలశిక్షతో కూడా ఈ గీతం చోటు చేసుకుంది. యునిసెఫ్ సందేశం ఆధారంగా రాశారు. విదేశీ ప్రసారాల కోసం రాసిన "వంటిట్లో విప్లవం" సంగీత రూపకాన్ని కూడా ఈ గ్రంథంలో చేరిస్తే బాగుండేది. అలాగే ప్రతి పాట ఏ రాగంలో పాడారో ... లేదా పాడాలో రాస్తే మంచి ఉపయోగంగా వుండేది. సంగీతం నేర్చే విద్యార్థులకు... సంగీతం అభిరుచిగా గల వారికి (ఉదా: శ్రీరాగం, మోహనరాగం, కల్యాణిరాగం) మధురగీతి, కాలరేఖ, వలపుపాట, మాతృమదనం, వలపుపాట తోనే మతం మనకువద్దు, పాడుకోడానికి పాట కావాలి... ఎదురై నువ్వు పలకరిస్తే... శ్రీమయేధనము... పాటలు చాలా బాగున్నాయి. మంచి ప్రయత్నం.

-తంగిరాల చక్రవర్తి

నవ్వుల్ - పువ్వుల్

లిఫ్టు

రోహిత్: నాకు ఇలా ఎవరికి పడితే వారికి లిఫ్టు ఇచ్చే సమస్యే రాదు.
సంతోష్: ఇంతకీ నువ్వు ఏ వాహనం వాడతావేంటి?
రోహిత్ : గుఱ్ఱం.

నిశ్శబ్దం

(క్లాసులో పిల్లలు బాగా గొడవ చేస్తుంటారు)

టీచర్: నిశ్శబ్దంగా వుండండ్రా.
కొంటె పిల్లవాడు: ఎందుకు టీచర్?
టీచర్: ఎందుకా! మధ్య వరుసలో కూర్చుని కథల పుస్తకాలు చదువుకుంటున్నవారు చదువుకోవడానికి. ముందు వరుసలో కూర్చుని నిద్రపోతున్న వారు నిద్రపోవడానికి.

అతికిస్తున్నా...

రాజు: ఇవాళేంట్రా చాలా సంతోషంగా కనిపిస్తున్నావ్?
మణి: నేను ఇవాళ మామిడికాయలు దొంగతనం చేద్దామని తోటకెళ్లాను. అక్కడ తోటమాలి నన్ను చూశాడు...



రాజు: అవునా! అక్కడి నుంచి బయటపడడానికి చాలా కష్టపడి వుంటావే!
మణి: నేను సరిగ్గా చెట్టుమీద వుండగా తోటమాలి నన్ను చూశాడు. అక్కడేం చేస్తున్నావని అడిగాడు. అప్పుడు నేనేం చెప్పానో తెల్సా. కొన్ని మామిడికాయలు కిందపడిపోతే ... తిరిగి అతికిస్తున్నానని చెప్పానంతే... వదిలేశాడు...

పొదుపు

తండ్రి: ఇవాల్టి నుంచి మనం పొదుపు పాటిద్దాం. డబ్బు వృథా చేయొద్దు. అందుకే నేను సైకిల్ మీద ఆఫీసుకెళ్తాను.
తల్లి: నేను కాస్మొటిక్స్ కొనడం మానేస్తాను.
కొడుకు: నేను ఇవాల్టి నుంచి స్కూలుకెళ్లడం మానేస్తాను.

ఉత్తరం

పవన్: ఒరే నా రాత బాగుండదుగానీ... ఒక ఉత్తరం రాసి పెట్రా.
అఖిల్: నేను రాయలేన్రా. నిన్నటి దెబ్బకు కాళ్లు నొప్పులొచ్చాయి.

పవన్: ఉత్తరం రాయడానికి, కాళ్ల నొప్పులకు ఏంట్రా సంబంధం?
అఖిల్: మరి ఉండదా ఏంటి? నేను ఎవరికైతే ఉత్తరం రాస్తానో వారికి నేను స్వయంగా వెళ్లి చదివి వినిపిస్తేగానీ అర్థమై చావదు.

ఫొటో

అంకిత్: ఒరే నీ ఫొటో ఒకటి కావాల్రా.
భైరవ్: సడన్‌గా నామీద అంత ప్రేమ పుట్టిందేంట్రా?
అంకిత్: అదా... నా పేక ముక్కల్లో జోకర్ పోయిందిలే. దాని స్థానంలో నీ ఫొటో పెట్టుకుందామని.

- కె. సాహిల్

స్టైల్

దామోదరం : తరచూ బ్యాంక్ దొంగతనం చేసే నువ్వు ఈ మధ్య స్టైల్ మార్చావా? ఎలా?

మురారి : మరేం లేదు. వయసు పెరిగిపోతుంది కదా. అందుకని ఆధ్యాత్మిక మార్గంలో పడి పుణ్యం కోసం ఆలయాల్లోనే దొంగతనం చేస్తున్నా.

గ్రాండ్ విడాకులు

ఆనంద్ : ఏంటి? మీరు విడాకులు తీసుకున్న రోజు చాలా గ్రాండ్‌గా చేశావట!
ముకుందం : పెళ్లిలో మీరు చదివించిన బహుమతులన్నీ తిరిగి ఇస్తానని ప్రకటించాను. అంతే జనం గ్రాండ్‌గా వచ్చారు.

- శివరామకృష్ణ, విజయవాడ.

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

చేరేదెలా?

హాయ్ నేస్తాలూ! ఈ కొండను చూస్తుంటే ఎలా వుంది? కళ్లు తిరిగిపోతున్నాయా? కొండకింద నిలబడిన అబ్బాయి కూడా అదే అంటున్నాడు. ఇంత పెద్ద కొండ ఎక్కి పైనున్న కోటలోకి వెళ్లాలి. మరి ఏ దారిలో వెళ్తే కుదురుతుందో చూసి చెప్పండే.





రంగులు పులిమేద్దాం



చిన్నారులూ... ఈ బొమ్మలో మేం చెప్పిన రంగులద్దండే.
1.పసుపు, 2. ఇటుకరాయి రంగు, 3. గులాబి, 4. నీలం.

ఎవరున్నారు?



ఒక్క చుక్క వున్న దగ్గర నీలం రంగు, ఏమీలేని దగ్గర పసుపు రంగు అద్దితే ఒకరు కనిపిస్తారు.

కత్తిరించండి... అతికించండి...



చుక్కలు కలిపితే...

మాటల కోట - 16

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి



అడ్డం

1. మన బొమ్మల సత్తిరాజు లక్ష్మీనారాయణే (2)
2. పుల్ల (3)
4. ప్రాంతీయ ప్రవాహిని, వంకకు తోడు, మాట్లాడు (2)
6. కొస, చివర (2)
7. బూడిద (2)
9. చెల్లాచెదురయిన స్త్రీ (3)
10. వంకర వంకరగా (3)
12. ప్రేమ, ముక్తికి తోడిది (2)
13. దారి మార్చిన సరిపడు, తగిన ఫలం (2)
15. జగపతి బాబు సినిమా - పుండు (2)
16. అక్షరమాలలో మొదటిది (1)
17. దారి మళ్లిన వెలుగు, విప్లవం (2)
18. వందల తర్వాతిది. అదో అవయవం కూడా (2)
20. చెట్లలో ఆహారం వండేది ఇదే (2)
22. బాధ ఎక్కువయిందేమో?... చెల్లాచెదురుగా పడిపోయింది (3)
23. ఎద్దడి (3)
25. మనస్సు (2)
26. తప్పు గింజ (2)
28. వాద్యాల సమ్మేళనం (2)
29. ఇతరమైన, ఇక్కడిది కాని (3)
30. ఔషధం వాడుకలో, ఇప్పుడయితే మద్యం అని కూడా (2)

నిలువు

1. ఇంకెక్కడయినా పర్వాలేదు గానీ, వంగతోటకాడ మాత్రం ఈ వరుస వద్దంట (2)
2. మళ్లీ చెప్పటం (4)
3. వాడుకలో ఇంద్రజాలం (4)
5. కొండ తొర్ర తొలినాటి ఇల్లు ఇదే (2)
6. అవసరమయినంత లేకపోవడం అటూఇటూ అయింది (3)
8. ఆడసింహం (3)
11. యుగానికి మొదలు, తెలుగు ఏడాదికి మొదలు (3)
14. పంటల పండుగ, పెద్ద పండుగని పేరు (3)
18. మన ప్రజాకవి కదిలిపోయాడు (3)
19. పదితో కింది నుండి గొప్పమేలు (4)
20. దుర్మార్గుడు (4)
21. వెంట్రుకలు (3)
24. ఇంటికి వేసే రక్షణ పరికరం (2)
27. ఇరుకు వీధి, గొంది (2)

మాటలకోట - 15 జవాబు

1 జీ	2 త	భ	3 త్యా	4 లు		5 అ	6 ల	7 క
8 ల	క్ష		9 గ	మ	నం		10 కా	రం
11 క	ణం		12 య్య	అ		13 తీ	రం	
ర్ర		14 మ			15 చి	రు		16 చె
	17 గ	బ్బ	చ	18 ము	రు		19 గ	ల్లీ
20 న	త్త			21 గ్గ	త		తి	
22 క	ర	23 వా	24 లం			25 వి		26 ల
న		27 క	వా	28 టం		29 లు	30 వ	వ
31 క	రు	బు		32 వా	తా	వ	ర	ణం

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ్కడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: ఆర్.సోను
చదువు: 7వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: జడ్.పి హైస్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, జోక్స్ వేయడం
కలం స్నేహం చేయడం
చిరునామా: ఆర్.సోను
సన్నాఫ్ : లింగం, ఇంటి నెం. ఎస్-98/5,
ఊట్‌పల్లి, బోధన్, నిజామాబాద్.

పేరు: రుడావత్ కుమార్
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: జడ్.పి హైస్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: కథలు చదవడం,
కలం స్నేహం చెయ్యడం.
చిరునామా: రుడావత్ కుమార్
సన్నాఫ్ : మిట్యా,
ఊట్‌పల్లి, బోధన్, నిజామాబాద్.

పేరు: భనావత్ శ్రావణి
చదువు: 1వ తరగతి
వయస్సు: 6 సం॥
స్కూలు: శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: పాటలు పాడడం,
కలంస్నేహం చేయడం
చిరునామా: భనావత్ శ్రావణి
డాటరాఫ్ : వసంత్,
ఇం.నెం. 5-70, ఊట్‌పల్లి, బోధన్, నిజామాబాద్.

పేరు: సి.హెచ్. అరవింద్ కుమార్
చదువు: 2వ తరగతి
వయస్సు: 6సం॥
స్కూలు: మదర్ నికేతన్ హైస్కూల్
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: కార్టూన్లు చూడడం,
క్రికెట్ ఆడడం
చిరునామా: సిహెచ్. అరవింద్ కుమార్
సన్నాఫ్ సిహెచ్. వాసు, డో.నెం.21/1,
ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

పేరు: పి. స్వరాజ్యం
చదువు: 7వ తరగతి
వయస్సు: 11సం॥
స్కూలు: మాడపాటి హనుమంతరావు
గరల్స్ హైస్కూల్
లక్ష్యం : పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు: కథలు వినడం,
నాటికలు వేయడం
చిరునామా: పి. స్వరాజ్యం
డాటరాఫ్ : పి.అంజయ్య, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.



మంచం రూపు మారెనే



మనకు తెలిసి మంచం అంటే నాలుగు కాళ్లుంటాయి. నవ్వారో నులకో అల్లి వుంటుంది. అదీ కాకపోతే ప్లైవుడ్ కొట్టి వుంటుంది. దాని మీద పరుపు పరుచుకొని నిద్రపోతుంటాం. ఇవే మనకు బాగా తెలిసిన మంచాలు. ఇక్కడ మీ ముందున్న ఫొటోలు చూడండి. అవీ మంచాలే. ఎవరి టేస్టుకి తగ్గట్టు వారు తయారుచేయించుకున్నారు. భోజన ప్రియులకు అన్నీ తినేవాటిలానే కన్పిస్తాయేమో! బ్రెడ్డు, పిజ్జా కూడా శయ్యగా మారిపోయింది. క్షుద్ర ఆలోచనలు చేసేవారికి మానవుడి పుర్రె కూడా మంచమే. జంతు ప్రేమికులకు మొసలి నోరు, అమీబా కూడా శయనానికి అనువైనవే. పక్షి ప్రేమికులకు చెట్ల మధ్య, పక్షి గూళ్ల కింద నిద్రిస్తున్న అనుభూతి పొందే వీలుగా అలాంటి మంచం. ఆధునిక యుగంలో వున్నా రాజులకాలంలో నివసించేవారికోసం పల్లకీ మంచం. పడవల్లో విహరించేవారికి పడవను పోలిన మంచం. ఎక్కడంటే అక్కడికి తీసుకెళ్లేందుకు వీలుగా చక్రాల మంచం. ఊహలు వాస్తవాలై ఇలా మన ముందుకొచ్చాయి. నచ్చితే ఆస్వాదించడం...నచ్చకపోతే మనకు నచ్చినట్టు చేయించుకోవడం...అంతే!